
# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

తెలంగాణ | సంపుటి : 2 | సంచిక : 255 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | ఆదివారం 7 డిసెంబర్ 2025

### ఇది తాత్కాలిక
## నిర్ణయం మాత్రమే

- పైలట్ల నిబంధనలపై వెనక్కి తగ్గలేదు: కేంద్రం
- పైలట్ల కొత్త ఈఊబ నిబంధనలు కొనసాగుతాయన్న కేంద్రం
- ఇండిగో ఏ320 విమానాలకు మాత్రమే తాత్కాలిక వెసులుబాటు
- విమానాల షెడ్యూల్స్ సరిచేసేందుకే ఈ నిర్ణయం అని వివరణ
- 2026 ఫిబ్రవరి 10 వరకు సడలింపులు వర్తింపు అని వెల్లడి



## భారత్‌కు త్వరలో 40 వేల ఇజ్రాయెల్ లైట్ మిషన్ గన్స్

- ఇజ్రాయెల్‌కు చెందిన రక్షణ సంస్థ ఇజ్రాయెల్ వెపన్ ఇండస్ట్రీస్ వెల్లడి
- 1,70,000 కార్బైన్‌లకు సంబంధించిన ఒప్పందం ఖరారు చివరి దశలో ఉందని వెల్లడి
- ఇరుదేశాలు ఒప్పందంపై సంతకాలు చేయనున్నట్లు వెల్లడి



## త్వరలో భారత్‌కు ఇజ్రాయిల్ నుంచి 40 వేల ఎల్ఎమ్‌జీలు

- ”మేము ప్రస్తుతం మూడు పెద్ద కార్యక్రమాలలో పాల్గొంటున్నాము
- మొదటిది గత సంవత్సరం సంతకం చేసిన 40 వేల లైట్ మెషిన్ గన్ల ఒప్పందం
- మేము అన్ని పరీక్షలు, ప్రభుత్వ దర్యాప్తులను పూర్తి చేశాం

### పేదల ఆకలి తీర్చడమే
# ప్రభుత్వ లక్ష్యం

- పదేళ్ల దోపిడీ ఇంకా చాల్లేదా కేసీఆర్
- సీఎం రేవంత్‌రెడ్డి సెటైర్లు
- కేసీఆర్ హయాంలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనే ఆలోచనే చేయలేదు
- పేదలందరికీ తమ ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇచ్చామని స్పష్టం
- పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం
- ‘కేసీఆర్ హయాంలో పేదలకు దొడ్డుబియ్యం ఇచ్చారు
- దేశంలో ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వట్లేదు
- మా హయాంలో సన్నబియ్యం సరఫరా చేస్తున్నాం



**నల్లగొండ**

తమ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లుగా పాలన సాగుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన రెండేళ్లు పూర్తిచేసుకుంటున్నామని పేర్కొన్నారు. నిజాంలు, రజాకార్లను తరిమికొట్టిన ప్రాంతం నల్గొండ అని చెప్పుకొచ్చారు. గడీల పాలనను ప్రజలు తరిమికొట్టారని ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనే ఆలోచనే చేయలేదని విమర్శించారు. పేదలందరికీ తమ ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇచ్చామని స్పష్టం చేశారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇవాళ(శనివారం) నల్లగొండ జిల్లాలోని దేవరకొండలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం భారీ బహిరంగ సభలో ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి. ‘కేసీఆర్ హయాంలో పేదలకు దొడ్డుబియ్యం ఇచ్చారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వట్లేదు. మా హయాంలో సన్నబియ్యం సరఫరా చేస్తున్నాం. పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. డబుల్ బెడ్‌రూం ఇళ్లు

- మిగతా3లో



### కేసీఆర్, బీఆర్ఎస్ మీద
## ఏడ్వడం తప్ప నువ్వు చేసిందేంటి

- విజయోత్సవాలు అంటూ విచ్చలవిడిగా తిరుగుతూ, వికృతంగా మాట్లాడటం వల్ల చేయనివి చేసినట్లు అయిపోవు
- సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ధ్వజం
- కేసీఆర్ అందించిన సంక్షేమ ఫలాలు ప్రజలు మరిచిపోరు
- బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని పచ్చి అబద్దం చెబుతున్న రేవంత్ రెడ్డి

**హైదరాబాద్**

సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కనకపు సింహాసనం మీద కూర్చోబెట్టినంత మాత్రాన శునకం తన బుద్ధి మార్చుకోదని.. అలాగే రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి సీట్లో కూర్చోబెట్టినా వెనుకటి గుణం మార్చుకోడు, మార్చుకోలేడు అని విమర్శించారు. రెండేళ్లుగా

- మిగతా3లో



### ప్రపంచంలో రోల్ మోడల్‌గా
## గ్లోబల్ సమ్మిట్

- అభివృద్ధి చెందిన దేశాలతో తెలంగాణ పోటీ
- గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులతో సమావేశం నిర్వహించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి
- లక్ష్యాలు, ఆలోచనలను ఈ సమ్మిట్‌లో వివరించబోతున్నాం
- గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారి సూచనల మేరకు ఈ రోజు సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది

**హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఈనెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ ప్రపంచంలోనే రోల్ మోడల్‌గా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి శనివారం

- మిగతా3లో

### మా విజన్‌తో ప్రపంచ దృష్టిని
# ఆకర్షిస్తాం

- “6 ఖండాలు 44 దేశాలు 154 మంది ప్రతినిధులు వస్తున్నారు.
- తెలంగాణ భవిష్యత్‌కు సంబంధించిన ఎకనమిక్ సమ్మిట్ ఇది.
- రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగకరం
- డిసెంబర్ 8న 1.30 గంటలకు ప్రారంభం అవుతుంది.



**హైదరాబాద్**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో తమ విజన్‌తో ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ సమ్మిటకు వందలాది మంది విదేశీ ప్రతినిధులు వసు_న్నాయన్నారని, రాష్ట్ర ప్రయోజనాల కోరుకునేవారంతా ఇందులో పాల్గొనాలని మల్లు సూచించారు. “6 ఖండాలు 44 దేశాలు 154 మంది ప్రతినిధులు వస్తున్నారు. తెలంగాణ భవిష్యత్‌కు సంబంధించిన ఎకనమిక్ సమ్మిట్ ఇది. రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగకరం. డిసెంబర్ 8న 1.30 గంటలకు ప్రారంభం అవుతుంది. 9న సాయంత్రం 6 గంటలకు ముగింపు కార్యక్రమం ఉంటుంది. ఈ సమ్మిట్‌ను గవర్నర్ ప్రారంభిస్తారు’ అని భట్టి తెలిపారు. 8న 2.30కి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడతారు.

- మిగతా3లో


## ఇండియా కూటమి వెంటిలేటర్‌పై ఉంది

- నితీశ్ కుమార్‌ను మళ్లీ ఎన్డీయే వైపు తామే నెట్టేసినట్లు అనిపిస్తోందన్న ఒమర్ అబ్దుల్లా
- ఎన్నికల్లో బీజేపీ పోరాడే తీరుపై ప్రశంసలు
- ఈవీఎంల విషయంలో అనుమానాలు లేవని వెల్లడి



## డిసెంబర్ 10 నుంచి... భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు

- ఢిల్లీలో జరగబోయే చర్చల్లో అమెరికా డిప్యూటీ ట్రేడ్ రిప్రజెంటేటివ్
- 50 శాతం సుంకాలు విధించిన తర్వాత చర్చలు జరగడం ఇది రెండోసారి
- ఈ నెలాఖరు నాటికి వాణిజ్య చర్చలు పూర్తి కావాలని ఇరుదేశాల నిర్ణయం



# త్వరలో భారత్‌కు ఇజ్రాయిల్ నుంచి 40 వేల ఎల్‌ఎమ్‌జీలు

త్వరలో భారత్‌కు 40 వేల లైట్ మెషీన్ గన్లు సరఫరా చేసేందుకు ఇజ్రాయెల్ రక్షణ సంస్థ సిద్ధమవుతోంది. ఇరుదేశాల మధ్య కుదిరిన రక్షణ ఒప్పందంలో భాగంగా ఇజ్రాయెల్‌కి చెందిన (ఎబతీజీవశ్రీ చివజీజూనీని ఎనిటబీబబితీతివబ (ఎచిఎ) సంస్థ భారత్‌కు లైట్ మెషిన్ గన్స్ సరఫరా చేయడానికి రెడీ అయ్యింది. ఈ సరఫరా 2026 ఆరంభం నుంచి మొదలుకానుంది. వచ్చే ఏడాది ప్రారంభం నుండి 40,000 లైట్ మెషిన్ గన్స్ (ఎల్ ఎంజీ) మొదటి బ్యాచ్ ను భారతదేశానికి పంపిణీ చేయడం ప్రారంభిస్తుందని ఇజ్రాయెల్ ప్రధాన రక్షణ సంస్థ తెలిపింది. ఇజ్రాయెల్ వెపన్ ఇండస్ట్రీస్ (ఐడబ్ల్యూఐ) సీఈవో షుకీ స్వార్జ్ మాట్లాడుతూ భారతదేశంలో పిస్టల్స్, రైఫిల్స్, మెషిన్ గన్లు వంటి ఆయుధాల అమ్మకంపై భారత హోం మంత్రిత్వ శాఖకు చెందిన అనేక ఏజెన్సీలతో కలిసి పనిచేస్తామని తెలిపారు. ”మేము ప్రస్తుతం మూడు పెద్ద కార్యక్రమాలలో పాల్గొంటున్నాము. మొదటిది గత సంవత్సరం సంతకం చేసిన 40 వేల లైట్ మెషిన్ గన్ల ఒప్పందం. మేము అన్ని పరీక్షలు, ప్రభుత్వ దర్యాప్తులను పూర్తి చేశాం. ఉత్పత్తి చేయడానికి మాకు లైసెన్స్ వచ్చింది. మేము సంవత్సరం ప్రారంభంలో మొదటి సరుకును పంపిణీ చేయడానికి సిద్ధమవుతున్నాం’ అని తెలిపారు. లైట్ మెషీన్ గన్స్( ఒఓఉ) సరఫరా ఐదేళ్ల పాటు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇంతకంటే త్వరగా సరఫరా చేయగలనని, అయితే మొదటి లాట్ సంవత్సరం ప్రారంభంలో పంపిణీ చేసే అవకాశం ఉందన్నారు. కార్బైన్ కోసం టెండర్ అని చెప్పారు. ఇందులో కంపెనీ రెండో అత్యధిక బిడ్ వేలం వేయగా, ‘భారత్ ఫోర్జ్’ ప్రధాన బిడ్డర్‌గా నిలిచింది. మేము ఈ ఒప్పందంలో 40 శాతం సరఫరా చేయాలనుకుంటున్నాము. మేము ఒప్పందంపై సంతకం చేయడానికి ముందు దశలో ఉన్నాం. ఇది ఈ సంవత్సరం చివరి నాటికి లేదా వచ్చే సంవత్సరం ప్రారంభంలో పూర్తవుతుందని నేను భావిస్తున్నాను.



సీక్యూబీ కార్బైన్‌లో 60 శాతం భారత్ ఫోర్జ్ సరఫరా చేయనుంది, మిగిలిన 40 శాతం (1,70,000 యూనిట్లు) అదానీ గ్రూప్ కంపెనీ పీఎల్‌ఆర్ సిస్టమ్స్ సరఫరా చేస్తుంది’ అని స్పష్టం చేశారు. అర్బెల్ టెక్నాలజీ గురించి స్వార్జ్ మాట్లాడుతూ, ‘ ఇది కంప్యూటరైజ్డ్ ఆయుధ వ్యవస్థ, దీనిలో ఒక సైనికుడు సరైన లక్ష్యంలో ఉన్నప్పుడు సంక్లిష్టమైన అల్గోరిథం గుర్తిస్తుంది మరియు ఆపై గొప్ప వేగం మరియు ఖచ్చితత్వంతో కాల్పులు జరుపుతుంది. ఈ సాంకేతిక పరిజ్ఞానంతో భారతదేశాన్ని అనుసంధానించడంపై ప్రాథమిక చర్చలు జరుగుతున్నాయి’ అని పేర్కొన్నారు. ”అర్బెల్ టెక్నాలజీని అవలంబించడానికి మేము వివిధ ఏజెన్సీలతో ప్రారంభ చర్చలు జరుపుతున్నాం వారు దానిని తీసుకోవాలని నిర్ణయించుకున్న తర్వాత, మేము దానిని ఇజ్రాయెల్‌తో పాటు భారతదేశంలో సంయుక్తంగా తయారు చేసి సరఫరా చేస్తాం పిఎల్ఆర్ సిస్టమ్స్ భారతదేశంలో ఈ సహ-ఉత్పత్తిని నిర్వహిస్తుంది’ అని తెలిపారు.

**ఎందుకు ఇది ముఖ్యమైంది?**

భారత రక్షణ సామర్థ్యం పెరుగుతుంది: కొత్త తరం ఒఓఉలు సైనికులకు అధునాతన ఫైర్‌పవర్ అందిస్తాయి.

ఇజ్రాయెల్-భారత్ రక్షణ సంబంధాలు బలపడుతున్నాయి: ఇజ్రాయెల్ ఇప్పటికే భారత్‌కు డ్రోన్లు, రాడార్లు ఇతర రక్షణ సాంకేతికతలు అందిస్తోంది. ఈ ఒప్పందం భారత్‌కి రక్షణ సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా, ఇజ్రాయెల్‌తో వ్యూహాత్మక సంబంధాలను మరింత బలపరుస్తుంది.


# ఇండియా కూటమి వెంటిలేటర్‌పై ఉంది



’ఇండియా’ కూటమిపై జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ కూటమి ప్రస్తుతం వెంటిలేటర్‌పై ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌ను మళ్లీ ఎన్డీయే వైపు తామే నెట్టేసినట్లు అనిపిస్తోందని అన్నారు. బీహార్ ఎన్నికల అనంతరం పరిస్థితి మరింత దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ వార్తా సంస్థ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో బీజేపీ పోరాడే తీరును ఆయన ప్రశంసించారు. అయితే తనకు ఆ పార్టీతో ప్రత్యక్ష సంబంధాలు లేవని, ఆ పార్టీ రాజకీయాలను తాను వ్యతిరేకిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. ఇండియా కూటమి కోసం గతంలో నితీశ్ కుమార్ చేసిన ప్రయత్నాలను ఒమర్ అబ్దుల్లా ప్రస్తావించారు. ఆయనను తామే ఎన్డీయేలోకి వెళ్లేలా చేసినట్లు తాను భావిస్తున్నానని అన్నారు. ప్రస్తుతం ప్రతిపక్ష కూటమి వెంటిలేటర్‌పై ఉన్నట్లుగా ఉందని పేర్కొన్నారు. కోలుకుంటున్నామని భావించే సమయానికి బీహార్ వంటి ఫలితాలు పరిస్థితిని మరింత దిగజార్చాయని అన్నారు. తాము ఒక కూటమిగా చెప్పుకుంటున్నామంటే మరింత సమగ్రంగా ఉండాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. బీహార్ ఎన్నికల్లో బీజేపీ అద్భుతంగా పోరాడిందని, ఎన్నికల పైనే తమ జీవితాలు ఆధారపడినట్లుగా వ్యవహరించిందని అన్నారు. కానీ ఇండియా కూటమి పట్టింపులేనట్లుగా వ్యవహరించిందని విమర్శించారు. ఎన్నికల ఫలితాల తారుమారు విషయంలో ఈవీఎంలపై అనుమానాలు లేవని ఆయన స్పష్టం చేశారు. కానీ ఓటరు జాబితాలను మార్చడం, నియోజకవర్గాల పునర్విభజన వంటి చర్యలతో ఇది సాధ్యమేనని అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు ఉన్నంత మాత్రాన తాను బీజేపీతో పొత్తులో ఉన్నట్లు కాదని ఆయన వ్యాఖ్యానించారు.


# డిసెంబర్ 10 నుంచి... భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు

భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం త్వరలో కార్యరూపం దాల్చే అవకాశం ఉంది. ఈ విషయాన్ని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ సైతం శనివారం వెల్లడించారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలు డిసెంబర్ 10న ప్రారంభం కానున్నాయి. మూడు రోజుల పాటు సాగే ఈ చర్చల్లో మొదటి విడత ఒప్పందంపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఢిల్లీలో జరగబోయే ఈ చర్చలకు అమెరికా తరపున హాజరవుతున్న బృందంలో డిప్యూటీ ట్రేడ్ రిప్రజెంటేటివ్ రిక్ స్విజ్జర్ పాల్గొంటున్నారు. భారత్ ఎగుమతులపై అమెరికా 50 శాతం సుంకాలు విధించిన తర్వాత వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరగడం ఇది రెండోసారి. చివరిసారి అమెరికా ప్రతినిధులు సెప్టెంబరు 16న భారత్‌కు వచ్చారు. ఆ తర్వాత సెప్టెంబర్ 22న వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ బృందం చర్చల కోసం అమెరికాకు వెళ్లింది. త్వరలో అమెరికాతో తొలి దశ వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉందని వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ ఇటీవల తెలిపారు. భారత ఎగుమతిదారులకు లబ్ధి చేకూరేలా సుంకాలను ప్రస్తావిస్తామని ఆయన వెల్లడించారు. టారిఫ్‌ల సమస్యను పరిష్కరించేందుకు ఒకసారి, పూర్తిస్థాయి వాణిజ్య ఒప్పందం దిశగా మరో విడత చర్చలు ఉంటాయని తెలిపారు. 2025 డిసెంబర్ నాటికి వాణిజ్య చర్చలు పూర్తి చేయాలని ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి.




# ప్రపంచ దేశాలతో భారత్ బంధాలను ఎవరూ వీటో చేయలేరు

న్యూఢిల్లీ: ప్రపంచంలోని ఏ దేశంతోనైనా సంబంధాలను ఏర్పరచుకునే స్వేచ్ఛ భారత్‌కు ఉందని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ అన్నారు. ప్రపంచం ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నా న్యూఢిల్లీ-మాస్కో సంబంధాలు చిరకాలంగా స్థిరంగా ఉన్నాయని చెప్పారు. వేరే దేశంలో ఇండియా సంబంధాలను వీటో చేసే హక్కు ఏ దేశానికీ లేదని స్పష్టం చేశారు. శనివారంనాడిక్కడ జరిగిన హిందుస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి మాట్లాడారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌లో రెండ్రోజుల పర్యటన జరిపిన నేపథ్యంలో జైశంకర్ తాజా వ్యాఖ్యలు చేశారు. పుతిన్ ఉన్నత స్థాయి పర్యటన అమెరికాతో భారత్ సంబంధాలను చిక్కుల్లో నెట్టే అవకాశాలపై అడిగినప్పుడు, వీలైనన్ని ఎక్కువ దేశాలతో సంబంధాలు కొనసాగించడం ఇండియాకు చాలా కీలకమని, ప్రపంచంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకునేందుకు ఎవరితో సంబంధాలు కొనసాగించాలో ఎంపిక చేసుకునే స్వేచ్ఛ భారత్‌కు ఉందని మంత్రి సమాధానమి చ్చారు. ‘గత 70-80 ఏళ్లుగా ప్రపంచం ఎన్నో ఆటుపోట్లు చవిచూసింది. కానీ భారత్, రష్యా మధ్య సంబంధాలు స్థిరంగా ఉన్నాయి. చైనా లేదా యూరప్‌తో రష్యా సంబం ధాల్లో ఆటుపోట్లు తలెత్తాయి. దౌత్యం అంటే మరొకరిని సంతోషపెట్టడం కాదు’ అని వివరించారు. వాషింగ్టన్‌తో వాణిజ్య ఒప్పందం త్వరలోనే వాస్తవరూపం దాల్చనుందని జైశంకర్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. యూఎస్‌తో వాణిజ్యం అనేది చాలా ముఖ్యమైన అంశమని, సహేతుకమైన నిబంధనలతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. కార్మికులు, రైతులు, మధ్యతరగతి ప్రయోజనాలు తమకు ముఖ్యమని చెప్పారు.



# భారత్ ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పాక్ ఆర్మీనే కారణం

న్యూఢిల్లీ: పాకిస్థాన్ ఆర్మీని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ విమర్శించారు. భారత్ ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పాక్ ఆర్మీనే కారణమని అన్నారు. పాక్ ఆర్మీ భారత్‌పై సైద్ధాంతిక శత్రుత్వానికి పాల్పడుతోందన్నారు. ‘ఉగ్రవాదం, ఉగ్రవాద శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేయడం వంటివి చూసినప్పుడు వారు ఇండియాపట్ల శత్రుత్వ విధానాన్ని అనుసరించడం చాలా స్పష్టంగా కనిపిస్తుంది. ఇదంతా చేస్తున్నదెవరు? ఆర్మీనే’ అని జైశంకర్ చెప్పారు. అయితే పాక్ నుంచి ఎలాంటి సవాళ్లు ఎదురైనా దానిని ఎలా ఎదుర్కోవాలనేది న్యూఢిల్లీ చూసుకుంటుందని చెప్పారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునిర్ గురించి మాట్లాడుతూ,



టెర్రరిస్టుల్లో మంచి టెర్రరిస్టులు, చెడు టెర్రరిస్టులు ఉండనట్టే మంచి మిలటరీ నాయకులు, చెడ్డ మిలటరీ నాయకులు అని ఉండరని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై మాట్లాడుతూ, భారత్ నిర్దిష్ట నియమాలు, నిబంధల కింద ఆపరేషన్ చేపట్టిందనన్నారు. ఎలాంటి చర్య తీసుకున్నా దేశానికి, దేశ ప్రజలకు, మీడియాకు, సివిల్ సొసైటీకి జవాబుదారీగా నిలిచిందని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌పై విరుచుకుపడింది. పాకిస్థాన్‌లోని తొమ్మిది ప్రాంతాల్లో 24 క్షిపణి దాడులు జరిపింది. 70 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టింది. మరో 60 మంది ఉగ్రవాదులు గాయపడ్డారు. దీంతో పాకిస్థాన్ ఎల్‌ఓసీ వెంబడి విచక్షణారహితంగా కాల్పులకు తెగబడింది. మే 10న ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయి.

## ఇది తాత్కాలిక నిర్ణయం మాత్రమే



విమాన పైలట్ల కోసం తీసుకొచ్చిన కొత్త విధి నిర్వహణ సమయ పరిమితుల నిబంధనలను పూర్తిగా నిలిపివేయలేదని, కేవలం ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఏ320 విమానాలకు మాత్రమే పరిమితమైన, తాత్కాలిక వెసులుబాట్లు కల్పించామని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. కొత్త నిబంధనల వల్ల విమాన షెడ్యూళ్లలో గందరగోళం నెలకొనడంతో, వాటిని సరిదిద్దేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. శుక్రవారం మంత్రిత్వ శాఖ చేసిన ఓ ప్రకటనలో ఈఊఒ ఆదేశాలను తక్షణమే నిలిపివేస్తున్నట్లు పేర్కొనడంతో కొంత అపోహ నెలకొంది. అయితే, ఆ ప్రకటన వెలువడటానికి గంట ముందే డీజీసీఏ కేవలం ఇండిగో ఏ320 ఫ్లీట్‌కు మాత్రమే 2026 ఫిబ్రవరి 10 వరకు మినహాయింపులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని అధికారులు వివరించారు. నవంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చిన ఈ కొత్త రూల్స్ కారణంగా విమానాలు భారీగా ఆలస్యం కావడం, రద్దు కావడంతో ఈ చర్యలు తీసుకున్నారు. ఈ సడలింపులలో భాగంగా.. రాత్రి డ్యూటీ సమయాన్ని పాత పద్ధతి ప్రకారమే (రాత్రి 12 నుంచి ఉదయం 5 వరకు) పరిగణించడం, రాత్రి డ్యూటీలో ల్యాండింగ్‌ల సంఖ్యపై పరిమితిని మార్చడం వంటివి ఉన్నాయి. అయితే, పైలట్ల డ్యూటీ గంటలు, విశ్రాంతి అవసరాలు, వారానికి తప్పనిసరిగా 48 గంటల విశ్రాంతి వంటి కీలకమైన భద్రతా నిబంధనలు యథాతథంగా కొనసాగుతాయని అధికారులు నొక్కిచెప్పారు. ఈ సడలింపులు ఇండిగోలోని ఇతర విమానాలకు గానీ, వేరే ఏ ఇతర ఎయిర్‌లైన్స్‌కు గానీ వర్తించవని స్పష్టం చేశారు. ప్రయాణికుల ఇబ్బందులను తగ్గించి, విమాన కార్యకలాపాల్లో స్థిరత్వాన్ని తీసుకురావడమే ఈ తాత్కాలిక చర్యల ముఖ్య ఉద్దేశమని వెల్లడించారు.

## భారత్‌కు త్వరలో 40 వేల ఇజ్రాయెల్ లైట్ మిషన్ గన్స్



ఇజ్రాయెల్‌కు చెందిన ప్రముఖ రక్షణ సంస్థ ఇజ్రాయెల్ వెపన్ ఇండస్ట్రీస్ (ఐడబ్ల్యూఐ) వచ్చే ఏడాది ప్రారంభంలో భారతదేశానికి 40,000 లైట్ మెషిన్ గన్స్ (ఎల్‌ఎంజీ) మొదటి బ్యాచ్‌ను సరఫరా చేయనున్నట్లు తెలిపింది. దాదాపు 1,70,000 న్యూ-ఏజ్ కార్బైన్‌లను సరఫరా చేయడానికి ఇరుదేశాలు ఒప్పందంపై సంతకాలు చేయనున్నట్లు పేర్కొంది. ఈ అంశం చివరి దశలో ఉందని తెలిపింది. పిస్టల్స్, రైఫిల్స్, మెషిన్ గన్స్ సహా ఇతర రక్షణ ఉత్పత్తులను మార్కెట్ చేసుకునేందుకు భారత హోంశాఖలోని వివిధ ఏజెన్సీలతో సంప్రదింపులు చేస్తున్నట్లు పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఐడబ్ల్యూఐ సీఈవో షూకి స్కాట్జ్ పేర్కొన్నారు. గత ఏడాది చేసుకున్న ఒప్పందం ప్రకారం 40 వేల లైట్ మెషిన్ గన్స్‌ను తొలుత అందించే ప్రయత్నాలు చేస్తున్నామని స్కాట్జ్ తెలిపారు. ఇప్పటికే పరీక్షలు, తనిఖీలు పూర్తికాగా ఉత్పత్తి కోసం లైసెన్స్ పొందినట్లు వెల్లడించారు. వచ్చే ఏడాది ప్రారంభంలో తొలి బ్యాచ్‌ను అందించాలని ప్రయత్నిస్తున్నామని అన్నారు. క్లోజ్ క్వార్టర్స్ బ్యాటిల్ కార్బైన్స్ టెండర్‌లో భారత్ ఫోర్జ్ ప్రైమరీ బిడ్డర్ కాగా, తమ సంస్థ రెండో బిడ్డర్ అని తెలిపారు. ఈ ఒప్పందంపై సంతకాలు చేసే దశలో ఉన్నట్లు తెలిపారు. ఈ ఏడాది చివరి నాటికి లేదా వచ్చే ఏడాది ప్రారంభం నాటికి ఖరారవుతుందని ఆశిస్తున్నామని అన్నారు.

## ‘సర్’లో తప్పుడు సమాచారం.. దేశంలోనే తొలిసారి కేసు నమోదు



**లక్నో:** ఓటర్ల జాబితా సవరణకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)లో ఒక కుటుంబం తప్పుడు సమాచారం ఇచ్చింది. దీంతో ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 31 కింద సూపర్‌వైజర్ ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో దేశంలోనే తొలిసారి ఆ కుటుంబంపై కేసు నమోదు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. నూర్జహాన్ కుటుంబం రాంపూర్‌లో నివసిస్తున్నది. ఆమె ఇద్దరు కుమారులైన అమీర్ ఖాన్, డానిష్ ఖాన్ చాలా కాలంగా దుబాయ్, కువైట్‌లో ఉంటున్నారు. కాగా, ఓటర్ల జాబితా అప్‌డేట్ కోసం చేపట్టిన ‘సర్’ ఫారమ్‌లో నూర్జహాన్ తప్పుడు సమాచారం ఇచ్చింది. తన కుమారులు రాంపూర్‌లో నివసిస్తున్నట్లు అందులో పేర్కొంది. ఫోర్జరీ సంతకాలు ఉన్న పత్రాలను బూత్ స్థాయి అధికారికి సమర్పించింది. మరోవైపు ‘సర్’ వివరాలు డిజిటలైజేషన్ సమయంలో నూర్జహాన్ ఇచ్చిన సమాచారం తప్పుగా గుర్తించారు. ఆమె కుమారుల సంతకాలు ఫోర్జరీ అని గ్రహించారు. దీంతో బీఎన్‌ఎస్‌తోపాటు ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 31 కింద సూపర్‌వైజర్ ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో నూర్జహాన్ కుటుంబంపై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ‘సర్’ ప్రక్రియలో తప్పుడు సమాచారం ఇచ్చినందుకు కేసు నమోదు కావడం దేశంలోనే ఇది తొలిసారి.

# కేసీఆర్, బీఆర్ఎస్ మీద ఏడ్వడం తప్ప నువ్వు చేసిందేంటి

-మొదటిపేజీ తరువాయి

కేసీఆర్ మీద, బీఆర్ఎస్ పార్టీ మీద పడి ఏడ్వడం తప్ప నువ్వు చేసిందేముంది రేవంత్ రెడ్డి అని నిలదీశారు. విజయోత్సవాలు అంటూ విచ్చలవిడిగా తిరుగుతూ, వికృతంగా మాట్లాడటం వల్ల చేయనివి చేసినట్లు అయిపోవని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అబద్దాలు ప్రచారం చేసినంత మాత్రాన, వాస్తవాలు మరుగున పడిపోవని అన్నారు. కేసీఆర్ అందించిన సంక్షేమ ఫలాలు ప్రజలు మరిచిపోరని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని పచ్చి అబద్దం చెబుతున్న రేవంత్ రెడ్డి.. 6,47,479 రేషన్ కార్డులు మంజూరు చేసింది అబద్దమా అని ప్రశ్నించారు. గతంలో కార్డు మీద నాలుగు కేజీల బియ్యం మాత్రమే ఇస్తే, బీఆర్ఎస్ ప్రభుత్వం దాన్ని ఆరు కేజీలకు పెంచి, కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మందికి ఇచ్చింది అబద్దమా అని నిలదీశారు. నల్లగొండ ప్రజల మీద కక్ష కట్టింది ఎవరు, ఎస్ ఎల్ బీ సీ ప్రాజెక్టును నెవర్ ఎండింగ్ ప్రాజెక్టుగా డిజైన్ చేసింది ఎవరు? ప్రాజెక్టును పడావు పెట్టింది ఎవరు? బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 3892 కోట్లు ఖర్చు చేసి, 11.48 కిలోమీటర్ల సొరంగం పనులు పూర్తి చేసింది నిజం కాదా? ఈ లెక్కలు మీ ప్రభుత్వం దగ్గర లేవా? పదే పదే ఎందుకు అబద్దాలు చెబుతున్నారు రేవంత్ రెడ్డి అని నిలదీశారు. అనాలోచిత నిర్ణయాలు, నిర్లక్ష్యం, దుందుడుకు చర్యలతో ఇవాళ ఎస్ ఎల్ బీ సీని త్రిశంకు స్వర్గంలో పడేసింది మీరు కాదా అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా, ఎలాంటి స్టడీ నిర్వహించకుండా 8 మంది అమాయకుల ప్రాణాలను బలి




కొన్నది మీరు కాదా అని ప్రశ్నించారు. రెండేళ్లలో కొత్తగా ఒక్క ఎకరాకు నీళ్ళు ఇవ్వని నువ్వు ఇరిగేషన్ గురించి మాట్లాడితే ప్రజలకు ఇరిటేషన్ కలుగుతుందని అన్నారు. అక్రమంగా కృష్ణా నీళ్లను ఏపీ తరలించుకుపోతుంటే, అక్రమ ప్రాజెక్టులకు డీపీఆర్ లు తయారు చేస్తుంటే అడ్డుకోలేని రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ మీద పడి ఏడుస్తున్నడని విమర్శించారు. కనీసం ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న శవాలను కూడా ఇప్పటికీ బయటకు తీయలేని దద్దమ్మ ప్రభుత్వం మీది అని మండిపడ్డారు.

రోమ్ తగలబడుతుంటే, ఫిడేల్ వాయించినట్లు.. అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే..నువ్వు మాత్రం పాలన గాలికి వదిలి ఫుట్ బాల్ ఆడుతున్నవని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. ఆటలాడటంపై ఉన్న శ్రద్ధ నీకు ప్రజా సమస్యల మీద, పరిపాలన మీద లేక పోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. నువ్వు రాష్ట్రానికి ముఖ్యమంత్రివా లేక ప్రపంచ ఆటగాడివా అని ప్రశ్నించారు. భ్రమల నుంచి బయటికి వచ్చి చూడు రేవంత్ రెడ్డి అని హితవు పలికారు. నీ మోసాన్ని అన్ని వర్గాల ప్రజలు గుర్తించారు.. నీ చేతగాని పాలనను అన్ని వర్గాల ప్రజలు అసహ్యించుకుంటున్నరు.. నీ స్కాంల పాలనను ప్రతి ఒక్కరూ ఛీ కొడుతున్నరని అన్నారు. అందిన కాడికి దోచుకోవడం, అందరు కలిసి పంచుకోవడం ఇదే కదా మీరు చేసిందని ప్రశ్నించారు.

మూటలు, వాటాలు, కమీషన్లు ఇదే కదా మీకున్న విజన్ అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. నలుదిక్కులా గద్దల్లా మారి భూములను ఖతం పట్టిస్తున్నరరని.. ముఖ్యమంత్రి, మంత్రులు కలిసి అందిన కాడికి దండుకుంటున్నరని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయలేని చేతగాని సర్కారు మీది అని విమర్శించారు. కూట్లో రాయి తీయని రేవంత్ రెడ్డి మాట్లాడితే ప్రపంచ స్థాయి అంటుండటం హాస్యాస్పదమని అన్నారు. తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ అంటూ.. ఎవరిని ముఖ్య పెడుతున్నవని ప్రశ్నించారు. ఇందులో ఎన్ని కోట్ల స్కాంకు ప్లాన్ వేసినవు. ఇందులో ఎవరి వాటా ఎంత అని నిలదీశారు. గాల్లో మేడలు కట్టడం, అబద్దాలు చెప్పి రంగుల ప్రపంచం చూపడం మానేసి.. పాలన మీద దృష్టి సారించాలని హితవు పలికారు. చిల్లర మాటలు, వెకిలి చేష్టలతో రాష్ట్రం అభివృద్ధి చెందదు, ప్రజల సమస్యలకు పరిష్కారం లభించదని అన్నారు. విస్తరి ఆకులా ఎగిరెగిరి పడుతున్న రేవంత్ రెడ్డి.. నువ్వు రాష్ట్రానికి ముఖ్యమంత్రివి అన్న విషయం గుర్తుంచుకో.. అహంకారం తగ్గించుకొని అజ్ఞానాంధకారం తొలగించుకో అని హితవు పలికారు.

# యదేచ్ఛగా బియ్యం అక్రమ రవాణా

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర సరిహ ద్దుల్లో ఉన్న 15 చెక్‌పోస్టులను ఎత్తివేయడంతో అక్రమంగా ధాన్యం రవాణా దందా మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతోంది. అధికారుల నిర్లక్ష్యం రాష్ట్ర రైతన్న పాలిట శాపంగా మారుతోంది. ఇతర రాష్ట్రా ల నుంచి ధాన్యం తరలి రాకుండా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తుండటంతో యథేచ్ఛగా అక్రమ ధాన్యం దందా కొనసాగు తోంది. ఒకటి, రెండుసార్లు అక్రమంగా వస్తున్న వరిధాన్యం లారీలను పట్టుకున్నప్పటికీ.. ముడుపుల బాగోతంతో చాలావరకు చూసీ చూడనట్లుగానే వదిలేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ధాన్యం అక్రమ రవాణా అడ్డుకట్టకు సివిల్ సప్లయ్ శాఖ రాష్ట్రంలోని 17 జిల్లాలలో 56 ఇంటర్నల్ చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తామని, వాటిలో సీసీ కెమెరాలతో పాటు ఆకస్మిక తనీఖీలుంటాయని చెప్పినా.. ఆచరణ లేదనే విమర్శలు ఉన్నాయి. వానాకాలం సీజన్‌లో 65.96 లక్షల ఎకరాల్లో వరి సాగైందని, 159.15 లక్ష ల టన్నుల దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఈ ధాన్యంలో 75 లక్షల టన్నులను ప్రభుత్వం సివిల్ సప్లయ్ శాఖ ద్వారా సేకరించనున్నట్లు ప్రకటించింది. అందులోనూ 53 లక్షల టన్నులకు ఎఫ్‌సీఐ ద్వారా మద్దతు ధర ఏ గ్రేడ్‌కు రూ. 2,389, బీ గ్రేడ్ ధాన్యానికి రూ. 2,369 చొప్పున మద్దతు ధరకు కొనుగోలుకు కేంద్రం అనుమతి ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం సన్న ధాన్యానికి మద్దతు ధరకు అదనంగా మరో రూ. 500 బోనస్ రూపంలో అందిస్తుంది. రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలతో వేలాది ఎకరాల్లో పంట నష్టం వల్ల దిగుబడి తగ్గింది. రాష్ట్రంలోని రైస్ మిల్లులలో ధాన్యం నిల్వలు తగ్గిపోయాయి. దీంతో తెలంగాణకు చెందిన మిల్లర్లు, వ్యాపారుల కన్ను పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రాలపై పడింది. ఆయా రాష్ట్రాల్లో దళారులను పెట్టుకుని.. వరిధాన్యం కొనుగోలు చేసి.. ఇక్కడికి అక్రమంగా తరలిస్తున్నారు. అయితే ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి అక్రమంగా ధాన్యం రాకుండా అడ్డుకట్ట వేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ.. తాజాగా కర్ణాటక, ఏపీ నుంచి ధాన్యం లోడుతో రాష్ట్రానికి వచ్చిన లారీలు పట్టుబడుతున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి అక్రమ వడ్ల రవా ణా అరికట్టేందుకు రాష్ట్రంలోని 17 జిల్లాల్లో



56 ఇంటర్-స్టేట్ చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాదు చెక్ పోస్టుల్లో సీసీ కెమెరాలతో సర్వేలెన్స్ ఏర్పా టు చేసి, ఆకస్మిక తనిఖీలు చేస్తూ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, అగ్రిక ల్చర్, మార్కెటింగ్, కోఆపరేటివ్, పోలీసు శాఖల సమన్వయంతో ధాన్యం సేకరణ ప్ర క్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు చెబుతున్నారు. అ యితే కర్ణాటక ధాన్యం లారీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సవతి తల్లి ప్రేమను కనబరుస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ- కర్ణాటక రాష్ట్రంలోని సరిహద్దు ప్రాంతమైన కృష్ణ వాసునగర్ చెక్‌పోస్టు వద్ద ఇటీవలనే అర్ధరాత్రి ఏడు ధాన్యం లారీలు రాగా ఒక లారీనే మాగనూరు పోలీసులు నల్లగట్టు సమీపంలో పట్టుకొన్నారు. దాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి.. సంబంధిత ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికా రులకు సమాచారం అందించారు. ఆ అధికారులు మరుసటి రోజు వరిధాన్యం లోడును పరిశీలించి, ఎలాంటి చర్యలూ తీసుకోకుండానే కర్ణాటక పంపించారు. రాష్ట్రంలో రావాణాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర సరిహద్దుల్లో 15 చెక్ పోస్టులు ఉండేవి. వాటిని తొలగించడం, సివిల్ సప్లయి అధికారులు సైతం ఏర్పాటు చేశామన్న ఇంటర్ స్టేట్ చెక్ పోస్టుల్లో సిబ్బంది పర్యవేక్షణ లో పించడం, కొన్ని చెక్ పోస్టుల్లో సిబ్బంది చేతివాటం ప్రదర్శించడంతోనే కర్ణాటక, ఏపీతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి సైతం ధాన్యం వస్తున్నట్లు సమాచారం. సన్నధాన్యానికి ప్రభుత్వం 500 బోనస్ ఇవ్వడంతోనే ఇతర రాష్ట్రాల రైతులు తెలంగాణకు మొగ్గుచూపుతున్నట్లు సమాచారం. నిత్యం చెక్ పోస్టులపై మానిటరింగ్ చేయాల్సిన రాష్ట్ర ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించడం, ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు సైతం చోద్యం కారణంగా యథేచ్ఛగా ధాన్యం తెలంగాణకు వస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సివిల్ సప్లయ్ ఉన్నతాధికారులు స్పందించి ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఏపీ నుంచి ధాన్యం తెలంగాణకు రాకుం డా మిర్యాలగూడ డివిజన్ పరిధిలో వాడపల్లి, సాగర్ వద్ద ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయినప్పటికీ అక్రమ రవాణా ఆగడం లేదు. మిర్యాలగూడ మండలంలోని అలగడప గ్రామ సమీపంలో బుధవారం రాత్రి సమయంలో 11 లారీలను పట్టుకుని పోలీసులు కేసులు నమోదు చేశారు. అదే సమయంలో మరికొన్నింటిని వదిలేశారనే విమర్శలు వస్తు న్నాయి. గత యాసంగిలోనూ వాడపల్లి అం తర్‌రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద ఏపీ నుంచి వచ్చిన 7 ధాన్యం లారీలను సీజ్ చేశారు. ఇప్పుడు మ ళ్లీ వానాకాలంలో పునరావృతమ వుతోంది. ఏపీ నుంచి వచ్చిన ఎనిమిది లారీలను ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కట్టుకాసారం రైతులు గత సోమవారం పట్టుకున్నారు. గతేడాది కూడా వందలాది వరిధాన్యం లారీలు ఏపీ నుంచి కట్టుకాసారం మీదుగా తెలంగాణకు వచ్చాయి. పోలీసులు, సంబంధిత అధికారులకు సమాచారం అందించినా పెద్దగా ఫలితం లేకపోవడంతో.. నేరుగా రైతులే రంగంలోకి దిగి ఏపీ లారీలను అడ్డుకున్నారు. డ్రైవర్లు సమాధానం కూడా చెప్పకుం డా లారీలను అక్కడే వదిలి వెళ్లిపోయారు. ఇప్పటికైనా సివిల్ సప్లయ్ అధికారులు స్పందించి చెక్ పోస్టులను నిత్యం పర్యవేక్షణ చేస్తూ అక్రమంగా ధాన్యం రాకుండా అడ్డుకట్ట వేస్తారా..? లేకుంటే నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తూ తెలంగాణ రైతాంగానికి అన్యాయం చేస్తారా? అనేది చూడాలి మరి!

# ప్రధాన పార్టీలకు రెబల్స్ బెడద

**హైదరాబాద్ :** సర్పంచ్ ఎన్నికల మూడో విడత నామినేషన్ల స్వీకరణ శుక్రవారంతో ముగిసింది. రాజకీయ పార్టీలు అన్ని పంచాయ తీల్లో తమ గెలుపు గుర్రాలను బరిలోకి దించాయి. ప్రధాన పార్టీలకు రెబల్స్ బెడద యథావిధిగా ఉంది. వీరే కాకుండా ఇండిపెండెంట్లుగా మరికొందరు పోటీలో నిలబడ్డారు. వీరితో నామినేషన్లను ఎలా ఉపసంహరింపజే యాలన్న దానిపై ముఖ్య అభ్యర్థులు తలలు పట్టుకుంటు న్నారు. రెబల్స్కు, స్వతంత్ర అభ్యర్థులకు తాయిలాల ఆశ చూపేందుకు సిద్ధమయ్యారు. ఇక, ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం అభ్యర్థులకు పెద్ద టాస్కా మారింది. ఓటర్లు దేనికి లొంగుతారో, వారిని ఎలా ప్రలోభాలకు గురిచేయా లన్న ఆలోచనలో మునిగిపోయారు. ఇబ్రహీంపట్నం నియోజ కవర్గంలో మొత్తం 75 గ్రామ పంచాయతీలకు మూడో విడతలో ఎన్నికలు జరగనున్నాయి. వీటిలో మెజార్టీ స్థానాలు దక్కించుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం వంటి పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఓటరు మహాశయులను తమవైపు తిప్పుకునేందుకు ప్రయత్నాలు స్టార్ట్ చేశారు. ఇప్పటికే ఇంటింటి ప్రచారం మొదలు పెట్టారు. గెలుపే ధ్యేయంగా ర్యాలీలు తీస్తూ తమ బలాన్ని ప్రదర్శిస్తు న్నారు. నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లో చతుర్ముఖ పోటీ ఉండే అవకాశం ఉంది. ఇబ్రహీంపట్నం మండలంలో బీఆర్ఎస్, అబ్దుల్లాపూర్మెట్లో కాంగ్రెస్, మంచాల మండలంలో సీపీఎం, యాచారం మండలంలో బీజేపీ తమ సత్తా చాటాలనుకుంటున్నాయి. సర్పంచ్ ఎన్నికల్లో పార్టీల సింబల్స్




ఉండనప్పటికీ... రాజకీయ వేడి మాత్రం ఖాయంగా ఉంది. ఆయా పార్టీలకు బలమైన పునాదులున్న గ్రామాల్లో విజయమే లక్ష్యంగా అభ్యర్థులను రంగంలోకి దించారు. ఆరుట్ల, పోల్కంపల్లి, రాయపోల్, తులేకలాన్, తులేఖుర్దు, మేడిపల్లి, నందివనపర్తి, లోయపల్లి, రంగాపూర్, జాపాల వంటి గ్రామాల్లో హోరాహోరీ పోరు ఉండనుంది. కొన్ని గ్రామాల్లో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్, మరికొన్ని గ్రామాల్లో బీజేపీ వర్సెస్ సీపీఎం మధ్య ప్రధాన పోటీ ఉండనుంది. ఇబ్రహీంపట్నం మండలంలో బీఆర్ఎస్, అబ్దుల్లాపూ ర్మెట్లో కాంగ్రెస్, మంచాల మండలంలో సీపీఎం, యాచారం మండలంలో బీజేపీ తమ సత్తా చాటేందుకు సిద్ధమయ్యాయి. సర్పంచ్ ఎన్నికల్లో మహిళలకే ప్రభుత్వం పెద్దపీట వేసింది. దాదాపు మెజార్టీ గ్రామాల్లో సర్పంచ్, వార్డు సభ్యుల విషయంలో మహిళలకే ప్రాధాన్యం దక్కింది. అన్ని పార్టీలు ఈసారి సింహభాగం యువతకే టికెట్లు కేటాయించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం వంటి పార్టీలు యువ రక్తానికే

## ‘ప్రపంచంలో రోల్ మోడల్‌గా గ్లోబల్ సమ్మిట్’

-మొదటిపేజీ తరువాయి

పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఈ సమ్మిట్‌కు దేశవిదేశాల నుంచి అనేక రంగాల్లో విశేషగుర్తింపు పొందిన దిగ్గజాలను ఆహ్వానించడం జరిగిందన్నారు. ‘లక్ష్యాలు, ఆలోచనలను ఈ సమ్మిట్‌లో వివరించబోతున్నాం. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారి సూచనల మేరకు ఈ రోజు సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందని, గడువులోగా పూర్తిస్థాయి ఏర్పాట్లకు ముమ్మర చర్యలు తీసుకుంటున్నాం. తెలంగాణ ప్రగతి దేశంలో ఉన్న రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే విధంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికాబద్దంగా వ్యవహరిస్తోంది .తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. 2035 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా వృద్ధి సాధించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల లక్ష్యం సాధించాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. సమ్మిట్‌పై ఇండిగో విమానాల రద్దు ప్రభావం ఏమాత్రం చూపదని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు దీనిపై ఎప్పటికప్పుడు వచ్చే అతిధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరిశీస్తున్నాం’ అని పేర్కొన్నారు.

## పేదల ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

ఇస్తానని మాట ఇచ్చి కేసీఆర్ మోసం చేశారు. యూపీఏ హయాంలో తెలంగాణలో 25 లక్షల ఇళ్లు మంజూరు చేశారు. ఇప్పుడు తెలంగాణలో 4 లక్షలకు పైగా ఇళ్లు కడుతున్నాం. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎన్ని ఇళ్లు ఇచ్చారో చెప్పాలి. కాంగ్రెస్ పాలనలో పేదలకు న్యాయం జరుగుతుంది. కాంగ్రెస్ గెలిస్తే కరెంట్ ఉండదన్నారు. 24 గంటలపాటు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత మాదే. ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. పేదలంటే కేసీఆర్‌కు ఇష్టం ఉండదు. రైతులను కేసీఆర్ మోసం చేశారు’ అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు.

**ముంచే రోజులొస్తాయి..**

‘మంచిరోజులు వస్తాయని కేసీఆర్ అంటున్నారు. పదేళ్ల దోపిడీ ఇంకా చాల్లేదా కేసీఆర్?. ఆయన మళ్లీ అధికారంలోకి వస్తే మనల్ని ముంచే రోజులొస్తాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బండకేసి కొట్టింది గుర్తులేదా..? అయినా.. మీ కుమారుడే మీకు పెద్ద గుదిబండ. కేటీఆర్ ఉన్నంతకాలం బీఆర్ఎస్‌ను ప్రజలు బండకేసి కొడుతూనే ఉంటారు. కేసీఆర్ ఓడిపోయాకే ప్రజలకు మంచి జరిగింది. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలనూ ఆయన కలవలేదు. ఫామ్‌హౌస్, ప్రగతి భవన్‌కు ఎవరినీ రానివ్వలేదు. ఇప్పుడు సర్పంచ్‌లు, వార్డు మెంబర్లనూ కలుస్తున్నారు. యువతకు 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. భవిష్యత్‌లో మరో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. ఎస్ఎల్‌బీసీను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు, నిర్లక్ష్యం చేశారు. ఎస్ఎల్‌బీసీ ఆగిందని మామ, అల్లుడు డ్యాన్సులు చేస్తున్నారు. ఎవరు అడ్డుపడ్డా ఎస్ఎల్‌బీసీను పూర్తిచేసి తీరుతాం’ అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## మా విజన్‌తో ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తాం

-మొదటిపేజీ తరువాయి

మొదటి రోజు 8న అభిజిత్ బెనర్జీ, ట్రంప్ డైరెక్టర్ ఆఫ్ ట్రంప్-మీడియా అండ్ టెక్నాలజీస్ గ్రూప్ నుంచి ఎరిక్ స్వేడర్, కర్ణాటక డిప్యూటీ సిఎం డీ కె శివ కుమార్, నోబెల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి, కిరణ్ మజుందార్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రసంగాలు ఉంటాయి’ అని పేర్కొన్నారు.

**ఏర్పాట్లపై సీఎం రేవంత్ ఆరా..**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొనే అతిథులు, డెలిగేట్స్‌కు కల్పించే సదుపాయాలతో పాటు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, భోజన వసతి, ఫైర్ సేఫ్టీ తదితర అంశాలపై అధికారులను అరా తీశారు సీఎం రేవంత్.

## 14 ఫ్యూచర్ సిటీకి గ్లోబల్ టచ్

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్మిస్తున్న ‘భారత్ ఫ్యూచర్‌సిటీ’కి అంతర్జాతీయ గుర్తింపు లభించనుంది. ‘తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ 2047’కి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ఈ భవిష్య నగరం ప్రపంచ దృష్టిని ఆకర్షించనుంది. రంగారెడ్డి జిల్లాలో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ నగరాన్ని తీర్చిదిద్దుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ‘భారత్ ఫ్యూచర్‌సిటీ’కి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించనుంది. ‘తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ 2047’కి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ఈ భవిష్య నగరం ప్రపంచ దృష్టిని ఆకర్షించనుంది. ఎన్నో ఆశలు, ఆకాంక్షలు, భారీ అంచనాలతో రంగారెడ్డి జిల్లాలోని మీర్‌ఖాన్‌పేట- ముచ్చర్ల పరిధిలో దాదాపు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ ఫ్యూచర్‌సిటీని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నారు. మరిన్ని దేశీయ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఎంతో సాహసోపేతంగా ఈ గ్లోబల్ సమిట్‌ను ఈ భావినగరిలోనే ఏర్పాటు చేసింది. ఈ సదస్సు కోసం దేశ, విదేశాల నుంచి అత్యున్నత స్థాయి ప్రతినిధులు ఇక్కడికి రానున్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల తరువాత, ఐటీ రంగం రాకతో సైబరాబాద్ మూడో నగరంగా ఎలా ఏర్పడిందో.. ఇప్పుడు అదే స్థాయిలో నాలుగో నగరంగా ఈ ఫ్యూచర్‌సిటీని ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అభివృద్ధి చేస్తోంది. ఈ ప్రాంతంలో నిరంతరం అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగేందుకు వీలుగా ప్రత్యేకంగా ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీని కూడా ఏర్పాటు చేసింది. ఈ భావినగరంలో అత్యాధునిక మౌలిక వసతులు కల్పించనున్నారు. ఇప్పటికే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ భవనాలు నిర్మాణంలో ఉండగా.. త్వరలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ విశ్వవిద్యాలయం, వాటికి అనుబంధంగా పరిశోధన, ఇంక్యుబేషన్ కేంద్రాలు రాబోతున్నాయి. వీటితో పాటు పారిశ్రామిక పార్కులు, ఐటీ, ఫార్మా సంస్థలు, గ్లోబల్ కెపాసిటీ సెంటర్ల కార్యకలాపాలు, అలాగే వారాంతపు ఆటవిడుపు కోసం గేమింగ్ జోన్లు, వినోద కేంద్రాలను కూడా ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. ఫ్యూచర్‌సిటీ స్థానం, కనెక్టివిటీ గురించి చూస్తే ఇది 56 గ్రామాలు, 765 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నిర్మితమవుతుంది. శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఔటర్ రింగ్ రోడ్డు (రాఖీఖీ) వెంట రావిర్యాల మీదుగా ఈ నగరానికి సుమారు 40 కి.మీ. దూరం ఉంటుంది. ఇక్కడికి మెరుగైన రవాణా సౌకర్యం కోసం కొత్తగా 41 కి.మీ. మేర గ్రీన్‌ఫీల్డ్ రహదారిని నిర్మిస్తున్నారు. అదేవిధంగా శ్రీశైలం జాతీయ రహదారి మార్గంలో తుక్కుగూడ నుంచి కేవలం 20 కి.మీ. దూరంలోనే ఈ ఫ్యూచర్‌సిటీ ఉంది. గ్లోబల్ సమిట్ వేదికను మీర్‌ఖాన్‌పేటలోని అమెజాన్ డేటా కేంద్రం కంటే ముందే ఏర్పాటు చేశారు. ఈ వేదిక శంషాబాద్ విమానాశ్రయం నుంచి కేవలం 33 కి.మీ. దూరంలో ఉండగా.. ప్రయాణ సమయం సుమారు 45 నిమిషాలు. అయితే, హైదరాబాద్ నగరం నుంచి (పీవీ ఎక్స్‌ప్రెస్ వే మీదుగా) వెళ్లడానికి గంటకు పైగా, ఎంజీబీఎస్ నుంచి బస్సులో సుమారు గంటన్నర సమయం పడుతుంది.

## ఏం చేశారని ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుతున్నారు.. రేవంత్ ప్రభుత్వంపై కిషన్‌రెడ్డి ఫైర్

**యాదాద్రి :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాలు ఎందుకోసం నిర్వహిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రజాతీర్పును వంచించినందుకు ఈ విజయోత్సవాలు జరుపుతున్నారా? అని నిలదీశారు. ఇవాళ(శనివారం) భువనగిరిలో కిషన్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కిషన్‌రెడ్డి. కల్యాణ లక్ష్మిలో భాగంగా తులం బంగారం ఇవ్వనందుకా..?%ా% మహిళకు రూ. 2500 ఇవ్వనందుకా..? ప్రజాపాలన విజయోత్సవాలు అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మొత్తం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఆరోపణలు చేశారు. భూములు అమ్మి ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారని విమర్శించారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు బెనిఫిట్స్‌ను భూములు అమ్మే ఇస్తున్నారని ఆక్షేపించారు. ఎన్టీపీసీ నుంచి విద్యుత్‌ను కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఆసక్తి చూపించడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. రీజనల్ రింగ్ రోడ్డు 50 శాతం పనుల కోసం కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపనుందని ప్రస్తావించారు.

# సంపాదకీయం

## హక్కులకు నోచుకోని పోలీసు వ్యవస్థ

1792లో డిసెంబర్ 7వ తేదీన భారతదేశంలో పోలీసు వ్యవస్థను ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రవేశపెట్టింది. 1857 తిరుగుబాటు తర్వాత బ్రిటిష్ ప్రభుత్వం,17 ఆగష్టు 1860 నాడు పోలీస్ కమీషన్ ఏర్పాటు చేసింది. పోలీస్ కమీషన్ తన, నివేదికను 3 అక్టోబర్ 1860, నాడు సమర్పించింది. భారతదేశం లోని పోలీసు సంస్థల గురించిన వివరాలను సేకరించడం, పోలీసు వ్యవస్థలో కొన్ని సంస్కరణలను చేయటం, ఉన్న వాటిని అభివృద్ధి చేయటం గురించి సలహాలు ఇవ్వటము ఈ పోలీసు కమీషన్ విధులు. 22వ మార్చి, 1861న పోలీసు నియంత్రణ కోసం ఒక చట్టం అలా ఏర్పడింది. దీని ఆధారంగానే, నేటికీ అమలులో ఉన్న పోలీస్ చట్టము 1861 ఏర్పడింది. శాంతి భద్రతలను సంరక్షిస్తూ, ప్రజల జీవితాలకు, ఆస్తులకూ రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వంసాలూ జరక్కుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థ పోలీసు వ్యవస్థ. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేము, బాధ్యత కలిగిన ప్రతి పౌరుడు పోలీసేనన్నది నగ్నసత్యం.. అత్యవసర సర్వీసుల చట్టం ప్రకారం క్రమశిక్షణతో పనిచేస్తూ, శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన పోలీసు వ్యవస్థలో కానిస్టేబుళ్ళు కనీసం ప్రాథమిక హక్కులకు కూడా నోచుకోవడం లేదు. బ్రిటిష్ పరిపాలన అంతమై డెబ్బది ఏడు వసంతాలు దాటినా, వారు రూపొందించిన పోలీసు వ్యవస్థలో, ఆశించిన స్థాయిలో, అధునిక సమకాలీన సమాజ పరిస్థితుల కనుగుణంగా, మౌలికమార్పులు చోటుచేసుకోకపోవడం శోచనీయం. పెరుగుతున్న జనాభా దృష్ట్యా, ఇన్నేళ్ళుగా జరుగుతున్న రిక్రూట్మెంట్ తర్వాత కూడా, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది కూడా తక్కువే. ఉన్న పోలీసు ఉద్యోగులు, వ్యయప్రయాసల కోర్చి అదనపు పనిగంటలలో శక్తికిమించి శ్రమిస్తున్నప్పటికీ, వీరి శ్రమకు తగిన ఫలితం లభించకపోగా, పడిన కష్టానికి కనీస గుర్తింపునకు సైతం నోచుకోవడం లేదు. ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగులవలె, పోలీసు సిబ్బందికి కనీస సెలవులు, పండగ సెలవులు కూడా వర్తింపక పోవడాన్ని బట్టి వారి ఇబ్బందులు ఎలా ఉంటాయో ఊహించుకోవచ్చు. ఈ శాఖ సిబ్బందికి కేవలం 15 క్యాజువల్ లీవులు, 15 ప్రత్యేక అనుమతి సెలవులు మాత్రమే ఉంటాయి. అయితే పై అధికారి దయాదాక్షిణ్యాలపై ఈ సెలవులను వాడుకునే అవకాశాలుంటాయి. పోలీసు శాఖ సామర్థ్యం, పనితీరు ఆ శాఖలోని క్రింది స్థాయి ఉద్యోగులైన కానిస్టేబుల్లు మరియు హెడ్ కానిస్టేబుల్స్ పైననే ఆధార పడి ఉంటుందనేది నగ్నసత్యం. విధి నిర్వహణలో, ప్రత్యక్షంగా ప్రజలకు అందుబాటులో ఉండేది వారు. ప్రజల నుండి ఎదురయ్యే ప్రతిఘటనలు, ఛీత్కారాలు, విమర్శలు, ప్రమాదాలూ అనుభవించాల్సిందే వీరే. ఎప్పుడు ఏ విధి నిర్వహణ చేయాలో, తెలియని స్థితిలో, ఎక్కడికి వెళ్ళాలో, కనీసం కట్టుకున్న ఇల్లాలు, కుటుంబ సభ్యులకు కూడా చెప్పకుండా వెళ్ళాల్సిన దుస్థితులు అను క్షణం ఎదురవుతూనే ఉంటాయి. ఎనిమిది గంటల పనిదినాలు ఈ శాఖ ఉద్యోగులకు ఏనాడు వర్తించవు. ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి, రౌడీలు, గూండాలు, దొంగలు, సాయుధులైన అజ్ఞాతులతో ప్రాణాలకు తెగించి తలపడడం, రాత్రివేళల్లో ప్రజలంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో వీరు కర్తవ్య నిర్వహణలో భాగంగా మేల్కొని ఉండడం, గాలింపు చర్యల పేరిట అంధకారంలో, కీకారణ్యంలో, చెట్టూ, పుట్టా పట్టుకు తిరగడం అనూహ్య ప్రమాదాలకు గురికావడం పోలీసులకు నిత్య కృత్యమే అవుతున్నది. తమ ప్రాంతానికి ప్రముఖులెవరైనా వస్తే, మారుమూల గ్రామాలకు వారు వెళితే, బందోబస్తులో భాగంగా, గంటల కొద్దీ, ఒకోసారి రోజుల ముందే ఆ ప్రాంతానికి వెళ్ళి, వి.ఐ.పి.లు వచ్చి వెళ్ళే వరకూ, రాత్రి, పగలూ తేడా లేకుండా పడిగాపులు గాస్తూ, శ్రమకోర్చి, ఎండా, వానా, చలికి వెరవక ధర్మ నిష్టతో , కార్యదీక్షతో పనిచేసినా, అప్పుడప్పుడూ ఉన్నతాధికారుల అగ్రహానికి గురి కాక తప్పని పరిస్థితులు ఎదురవడం బాధాకరం. ఇవన్నింటికి తోడు అధికారుల కనుసన్నలలో మెదులుతూ, వారికి అనుకూలంగా నడుచుకుంటూ స్వంత పనులు గాలికొదిలి, అధికారుల పనులను చేయక తప్పని దుస్థితులు వారికి చర్వితచర్వణాలే అవుతున్నాయి. ఇన్ని ఇబ్బందులను, సవాళ్ళను ఎదుర్కొని, చిత్తశుద్ధితో, కార్యదీక్షా దక్షతతో, అంకితభావంతో విధులను నిర్వర్తించినా, ప్రశంసలూ, అవార్డులు, పురస్కారాలూ, బహుమానాలూ, ఎక్కువగా అధికారులకే దక్కుతాయనేది నిర్వివాదాంశం. పోలీసు కానిస్టేబులుకు కచ్చితమైన పని గంటలుండాలని, ఎనిమిది గంటలకు మించి పని చేయిస్తే, ఆ శ్రమకు ప్రతిఫలం అందించాలని గతంలో "ధర్మవీర కమిషన్" సూచించారు. అది ఏనాడు అమలుకు నోచుకోక పోవడం విచారకరం. పోలీసు వ్యవస్థలో మార్పు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని కమిషన్లను వేసినా, వాటి సూచనల అమలులో, పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం శోచనీయం. "సమాజ రక్షణే ప్రథమ కర్తవ్యంగా, చట్ట పరిరక్షణే ధ్యేయంగా", ప్రజా రక్షణకై నిరంతరం శ్రమిస్తున్న పోలీసులు "స్వీయ రక్షణే" నేటి పరిస్థితుల్లో కరువు కాగా, త్యాగశీలులైన రక్షక భటులు తీవ్రవాదులకు టార్గెట్లుగా మారుతూ, అనుక్షణం ప్రమాదం అంచున పయనిస్తూ, విధినిర్వహణలో మమేకమవుతున్నారు. గత తెలంగాణ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థ బలోపేతానికి కొంత కృషి చేసింది. తాజా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు శాంతి భద్రతల నిర్వహణ కోసం 350 కోట్ల రూపాయల నిధులను కేటాయించగా, పోలీసు స్టేషన్లకు పెద్దమొత్తంలో కొత్త వాహనాలను సమకూర్చిన ఘనత కూడా టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కింది. రాష్ట్రంలో ప్రతి పోలీసు స్టేషన్‌కు అధునాతన సౌకర్యాలతో కూడిన వాహనాలు ఉండాలనే ఉద్దేశ్యంతోనే మొత్తం 600 టాటా సుమోలు, 1600 ఇన్నోవాకార్లు, 1500 మోటారు సైకిల్ కొనుగోలుతోపాటు, ప్రతి నెల పోలీస్ స్టేషన్ నిర్వహణకు, కమిషనరేట్ పరిధిలోని పోలీసు స్టేషను 75 వేలు, జిల్లా కేంద్రంలోని పోలీసు స్టేషను 50 వేలు, పట్టణ మండల పోలీసు స్టేషన్లకు 25 వేల చొప్పున నిధులను సమకూర్చి పోలీసు వ్యవస్థను పటిష్టం పరిచారు. ఇటీవల 'హొంగార్డు'లకు జీతభత్యాలను కూడా పెంచింది. పోలీసులకు, వారాంతరపు సెలవులను ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం ఆచరణపై దృష్టి సారించ లేక పోయింది. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవలే పోలీస్ రిక్రూట్మెంట్ చేపట్టింది. ప్రధానంగా 'మీ వెంటే మేమున్నాం' అంటూ వారికి అన్ని విధాలా అభయహస్తం అందిస్తూ, "మీ సంక్షేమమే మాకు ముఖ్యం" అనే భరోసా కలిగిస్తూ, పోలీసుల సంపూర్ణ విశ్వాసాన్ని చూరగొనేలా నూతన రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

# క్రమశిక్షణే మా మతం?



సాధారణంగానే మిలిటరీ రూల్స్ కఠినంగానే ఉంటాయి. అందులోని మాన్యువల్స్‌కు అధిక ప్రాధాన్యత ఉంటుంది. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే శిక్షలు కూడా నిర్దాక్షిణ్యంగా ఉంటాయి. దేశ భద్రతకు సంబంధించిన విషయం కాబట్టి క్రమశిక్షణ ఉల్లంఘనలకు ఎలాంటి మన్నింపులు, మాఫీలు ఉండవు. సైన్యంలో చేరేముందే వీటన్నింటిని గురించి ఆలోచించుకోవాలి. సాధారణ పౌరుడికి లభించే స్వేచ్ఛ కూడా కొన్ని సందర్భాల్లో సైనికులకు నిరాకరించవచ్చు. కోర్టులు కూడా సైనికుడి వాదనను త్రోసిపుచ్చుతాయి. కవాతులో భాగంగా పరమత దేవాలయంలోకి వెళ్లి పూజను ఆచరించకున్నా క్రమశిక్షణ తప్పిన కిందికే లెక్క. క్రైస్తవ మతానికి చెందిన సైనిక అధికారి సామ్యూల్ కమలేశన్ తన రెజిమెంట్ పాటించే హిందూ మత ఆచారాలను పాటించనందుకు క్రమశిక్షణ చర్యగా 2021 లో తన ఉద్యోగం కోల్పోయాడు. ఆర్మీ చట్టంలోని సెక్షన్ 19, ఆర్మీ రూల్స్‌లోని రూల్ 14 ప్రకారం తమ చర్య సక్రమమే అని సైన్యం అంటోంది. తనను తిరిగి ఉద్యోగం లోకి తీసుకోవాలని ఆయన ఢిల్లీ హైకోర్టులో, ఆ తర్వాత సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్లు కూడా ఫలితం ఇవ్వలేదు. రెండు కోర్టులు సైన్యం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించాయి. పంజాబ్ లోని మూడవ కల్వరి రెజిమెంట్ లో సామ్యూల్ కమలేశన్ లెఫ్టినెంట్ కల్నల్‌గా 2017 లో చేరాడు. ఆ యూనిట్‌లో హిందూ గుడి, గురుద్వారా మాత్రమే ఉన్నాయి. వారంలో ఒకసారి సైనికులంతా కవాతుగా వెళ్లి ఆ దేవాలయాల్లో పూజలు నిర్వహిస్తుంటారు. వారితో గుడుల దాకా వెళ్లిన ఆయన హారతి సమయంలో బయటే ఉండిపోయేవాడు. ఈ ప్రవర్తన ఆర్మీ నిబంధనలకు విరుద్ధమని ఆయనకు పలుమార్లు చెప్పడం జరిగింది. ఆయన రెజిమెంటల్ పరేడ్‌లో పూర్తిగా పాల్గొన లేదని, ఆర్మీ చట్టంలోని సెక్షన్ 41 పై అధికారి ఆదేశాలను ఉల్లంఘించడం నేరమని కూడా పేర్కొంది. తన క్రైస్తవ విశ్వాసాలు ఇందుకు అనుమతించవని ఆయన అధికారులకు స్పష్టం చేశాడు. సుదీర్ఘ విచారణ తర్వాత అతను 2021 లో సర్వీస్ నుండి తొలగించబడ్డాడు. తన తొలగింపును సవాల్ చేస్తూ కమలేశన్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు. అయితే మతపరమైన కవాతులో పాల్గొననందుకు ఆయనను సర్వీసు నుంచి తొలగించడాన్ని హైకోర్టు కూడా సమర్థించింది. మన సైన్యం అన్ని మతాలు, కులాలు, ప్రాంతాల ప్రజలతో రూపొందించబడింది, దీని ఏకైక లక్ష్యం దేశాన్ని రక్షించడం మాత్రమే. సైన్యం ఐక్యత వారి యూనిఫాం ద్వారా ఏర్పడుతుంది. కమలేశన్ ప్రవర్తన సైన్యం లౌకిక సూత్రాలకు విరుద్ధంగా ఉంది. తన రెజిమెంట్‌లో గుడి, గురుద్వారా ఉన్నాయని, అయితే అన్ని మతాలకు సంబంధించిన 'సర్వ ధర్మ స్థల్' లేదని, చర్చి కూడా లేదని కమలేశన్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. కొన్ని రెజిమెంట్ల పేర్లు లేదా సంప్రదాయాలు ఏదైనా మతం లేదా ప్రాంతంతో ముడిపడి ఉన్నప్పటికీ ఇది సైన్యం లౌకిక స్వభావాన్ని ప్రతిబింబిస్తుందని కోర్టు పేర్కొంది. అధికారి ప్రవర్తన రెజిమెంట్ ఐక్యత, క్రమశిక్షణ, లౌకిక విలువలకు హాని కలిగిస్తుందని హైకోర్టు అంగీకరించింది. యుద్ధ పరిస్థితుల్లో సైన్యంలో ఇటువంటి ప్రవర్తన హానికరమని, కమలేశన్ తన సీనియర్ అధికారుల ఆదేశాల కంటే తన మతానికి ప్రాధాన్యత ఇచ్చాడని హైకోర్టు తన తీర్పులో పేర్కొంది. చివరకు సుప్రీంకోర్టు కూడా కమలేశన్ తొలగింపుపై జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను కొట్టివేసింది. సుప్రీం కోర్టులో పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలను ధర్మాసనం ఒప్పుకోలేదు. పూజ లేదా హారతి లాంటివి తన క్లయింట్ విశ్వాసానికి విరుద్ధం. రెజిమెంట్ వెంట తను వెళ్లేవాడు, కానీ లోపలికి వెళ్లి పూజలు చేయలేదు. అక్కడ 'సర్వ ధర్మ స్థల్' లేదు. దేవాలయాలు, గురుద్వారాలు మాత్రమే ఉన్నాయి. తనను ఏదైనా పూజ చేయిస్తారేమోనని భయపడ్డాడు అని న్యాయవాది వివరించగా కోర్టు ఆ మాటలని తోసిపుచ్చింది. సైనికుల మనోభావాలను మీ క్లయింట్ గౌరవించలేదు. ఆయనను ఎలాంటి పూజలు చేయమని ఎవరూ అడగలేదు. సైనికులతో కలిసి ఉండడం ఆయన విధి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రతి సెంటిమెంట్‌ను రక్షించదు. దేవాలయంలోకి అడుగు పెట్టడం క్రైస్తవ మతంలో ఎక్కడ నిషేధించబడింది అని ప్రశ్నించింది. ఇది భారత సైన్యం, ఇక్కడ సెక్యులరిజం అగ్రస్థానంలో ఉంటుంది. ఆయన తోటి సైనికుల మనోభావాలను గౌరవించలేదు. ఆయన వంద విషయాల్లో మంచివారు కావచ్చు, కానీ ఈ తప్పు చాలా పెద్దది. క్రమశిక్షణ విషయంలో ఎలాంటి మినహాయింపు ఇవ్వలేము. హైకోర్టు ఆదేశాలను కొనసాగిస్తాం అని సుప్రీం నిర్ణయించింది. వ్యక్తిగత మత విశ్వాసాలు పక్కన బెట్టి సైన్యం లౌకికతకి విలువనీయడం గొప్ప విషయమే. కానీ దాని వల్ల అన్ని మతాల వారికి సమాన అవకాశాలు లభించాలి. దేవాలయ సముదాయం ఒక్క ఆవరణలో ఉంటే సైనిక క్రమశిక్షణకు తప్పే అవసరం ఎవరికీ పడదు. ఇలా ఓ మైనారిటీ వర్గానికి చెందిన అధికారి మత విశ్వాస నమ్మిక వల్ల ఉద్యోగానికే ముప్పు వాటిల్లే పరిస్థితులు రావడం విచారకరమే. అయితే ఈ కేసు కొత్తగా ఒక రాజ్యాంగపరమైన ప్రశ్నను లేవనెత్తింది అనవచ్చు. ఆర్టికల్ 25 ప్రకారం ఒక మత విశ్వాసాన్ని ప్రకటించే, ఆచరించే హక్కు సైనిక క్రమశిక్షణకు లోబడి ఉందా అనే చర్చ అవసరం.

# తెలుగు సినీ జగత్తు మహానటి



సినిమా హాల్లో తెర వెలిగిన క్షణం, కథ మొదలుకాకముందే మన హృదయాల్లో మొదట వెలిగేది సావిత్రి కళ్ల మెరుపే. ఆమె పాత్రలో నటించలేదు.. జీవించింది. నవ్వు, బాధ, అమాయకత్వం, బలహీనత.. ప్రతీ భావానికీ ఆమె కళ్లే అక్షరాలు. సినిమా ఆమెకు వృత్తి కాదు.. స్వయం ఆవిష్కరణ. తెర కరిగినా కాలం గడిచినా, సావిత్రి మాత్రం మన జ్ఞాపకాల అద్దంలో శాశ్వతంగా నిలిచిపోయిన శ్వాస. సినిమా హాలులో తెర వెలిగిందంటే మొదట వెలిగే మెరుపు సావిత్రి కళ్లది, కథ మొదలవకముందే ఆమె కళ్లలోని నవ్వులు, వేదనలు మన గుండెల్లో చోటు చేసుకున్నాయి. పాత్రల్ని ఆమె ధరించలేదు, ఆమె ఆ పాత్రగా శ్వాసించింది. 'మాయాబజార్‌లో చిరునవ్వు మన పండుగల దివిటీ. 'మిస్సమ్మ లో నడక మన పెరట్లో మనం జారి పడకుండా మన చిన్నప్పుడు అమ్మ పట్టుకున్న చేయి. దుఃఖం ఆమెకు అలంకారం కాదు జీవితపు నిజం. ఆమె కళ్లలో ప్రతి నీడ స్త్రీ ఓర్పు, మౌనం, పగలు రాత్రి.. తెరకరిగిపోయినా, కాలం దూరమైనా, సావిత్రి ఇంకా మనలో ఉంది. సావిత్రి తెరపై కాదు, మన జ్ఞాపకాల అద్దంలో నిలిచిపోయిన శ్వాస. నాకయితే స్కీన్ ప్రజెన్స్‌లో స్మితాపాటిల్ తర్వాతి స్థానం సావిత్రిదే. నటిగా ఆమెది గొప్ప భావస్ఫోరకమయిన ముఖం. పాత్రల భావాల్ని వ్యక్తీకరించడంలో ఆమె చూపిన ప్రతిభ స్మితాపాటిల్, మీనాకుమారి లాంటి కొద్దిమందికే సాధ్యమయింది. సావిత్రి తన కళ్లతో ప్రకటించిన భావాలు గులాబీలు విచ్చుకున్నంత సహజంగానూ, పరిమళాలు విస్తరించినంత హాయిగానూ ఉంటాయి. ఇక సావిత్రి మూతి విరుపులో ఆమె చూపిన విన్యాసం ఎన్నో భావాల్ని అలవోకగా ఆవిష్కరించేవి. నటించింది 80 పైచిలుకు సినిమాలే అయినప్పటికీ ఆనాటి తెలుగు తమిళ ప్రేక్షకుల్లో చిరస్థాయిగా సావిత్రి నిలిచిపోయింది. నటనే తన జీవితం అనుకుంది కానీ జీవితంలో నటించలేక సావిత్రి గెలిచి ఓడింది, ఓడి గెలిచింది. అందగత్తెగా రెండు భాషల ప్రేక్షకుల మనస్సులో సావిత్రి స్థానం సుస్థిరం. మహానటిగా ఆమె అభినయం అజరామరం. కొమ్మారెడ్డి సావిత్రిని ఏదో ఒక చిత్రం తోనో ఒక రకం పాత్రలతోనూ గుర్తుంచుకోలేం. తన పాత్రల నిర్వహణలో చూపిన వైవిధ్యం అద్భుతమైంది. భావి తరాల నటులకు ఆమె ఒక మోడల్. సంభాషణలు చెప్పడంలో ఆమె చూపిన సరళత్వం, భావ ప్రకటనలో కనిపించే సహజత్వం ఆమె సొంతం. మూతి విరిచినా, వెక్కిరించినా, సంతోషమైనా, దుఃఖమైనా, అమాయక పాత్ర అయినా, చలాకీ పాత్ర అయినా సావిత్రి, సావిత్రి అభినయం విస్తృతమయింది. పాత్రల్లోకి పరకాయ ప్రవేశం చేయడం ఆమె ప్రత్యేకత. అలవోకగా కనిపించడం నటిగా ఆమె సాధించిన విజయం. మిస్సమ్మ, బతుకుతెరువు, దేవదాసు, అర్ధాంగి, దొంగరాముడు, మాయాబజార్, మాంగల్యబలం, నర్తనశాల ఇట్లా సాంఘిక, పౌరాణిక ల్లాంటి అనేక జానర్లల్లో ఆమె ఒదిగిపోయింది. ఎవతీ ఖతీ అం ఛుతీ ఎశీతీవ్ ష్ట్రుఅ్ ష్ట్రవ ఖతీ. సావిత్రి నిజానికి తన జీవితంలో ఎదుర్కొన్న సంక్లిష్టతలను దుఖాలను, స్వీకరించి వాటిని కళగా మార్చి నటిగా నిరూపించుకుంది. 1935 డిసెంబర్ ఆరో తేదీన సావిత్రి కృష్ణా జిల్లా చిర్రావూరులో జన్మించింది. ఆర్థికంగా మెరుగైన కుటుంబంలో జన్మించిన సావిత్రి తన అక్షరాభ్యాసంతో పాటు నృత్యంలో కూడా ప్రవేశించింది. 1950లో గోపాలకృష్ణా పంపిణీ సంస్థకు చెందిన కృష్ణమూర్తి ప్రేరణతో సావిత్రి పెదనాన్న తోడుగా మద్రాస్ చేరుకొని సినిమా ప్రయత్నాలు మొదలు పెట్టింది. సావిత్రి తన నటన ప్రతిభను నిరూపించుకోవడానికి నృత్యరూపకుడూ, దర్శకుడూ అయిన వేదాంతం రాఘవయ్య దర్శకత్వం వహించిన 'దేవదాసు' సినిమా సమున్నతంగా నిలిచింది. అదే సమయంలో 'పల్లెటూరు', 'మేనరికం', 'సంక్రాంతి', 'ప్రతిజ్ఞ', 'చంద్రహారం', 'బ్రతుకుదెరువు', 'జ్యోతి' తదితర సినిమాలు పరంపరగా వచ్చాయి. ఇక ఎల్వీ ప్రసాద్ దర్శకత్వంలో మిస్సమ్మలో మొండితనం, వ్యక్తిత్వం వున్న మేరీ పాత్రతో సావిత్రి కెరీర్ వేగం పుంజుకుంది. నిజానికి 'మిస్సమ్మ'లో మొదట భానుమతి కథానాయిక. కొన్ని రోజులు షూటింగ్ జరుపుకున్న తర్వాత అనివార్యమైన కారణాల వల్ల ఆ పాత్ర సావిత్రికి లభించింది. సావిత్రి తొలి రోజుల్లోనే కన్యాశుల్కంలోని 'మధురవాణి, తర్వాత 'మిస్సమ్మ' లో మేరీ, 'మాయాబజార్'లో శశిరేఖ పాత్రలలో ఆమె నటన మకుటాయమానమైంది. 'సంసారం సినిమాలో పనికిరావని ప్రకటించిన సినిమా రంగం.. దేవదాసు, మిస్సమ్మ లాంటి సినిమాలతో ఆమెకు పెద్ద పేట వేసింది. అద్భుతమయిన సావిత్రి ఎదుగుదల తనకు తానే సాటి అన్నంతగా ఒక ఒరవడిగా నిలిచిపోయింది. సావిత్రి నటించిన 'చివరకు మిగిలేది', 'వెలుగు నీడలు', 'మూగమనసులు', పూజా ఫలం', 'డాక్టర్ చక్రవర్తి', 'నాదీ ఆడజన్మ', 'నవరాత్రి', 'రక్తసంబంధం', 'మనసే మందిరం', మంచి మనసులు', ' సుమంగళి' ... ఇలా ఎన్నో సినిమాలు ఆమె నటనకు గీటురాళ్ళుగా మిగిలాయి. ఓ పక్క నటిగా ఎదుగుతూనే దర్శకత్వ బాధ్యతల వైపునకు మొగ్గు చూపింది. దర్శకురాలిగా చిన్నారి పాపలు, కుళందై ఉళ్ళం (తమిళం), మాతృదేవత, చిరంజీవి, వింత సంసారం, ప్రాప్తం (తమిళం) సినిమాలను రూపొందించింది. తర్వాత నిర్మాతగా 'వింత సంసారం', ప్రాప్తం (తమిళం) సినిమాలు తీశారు. నటనను జీవితంగా చేసుకున్న సావిత్రి జీవితంలో నటించలేక వెళ్లిపోయింది. అలా ఒక మహా నటి, వ్యక్తిత్వమున్న మహామనిషి సెలవంటూ వెళ్లిపోయారు.

## త్యాగమూర్తుల సేవలను గుర్తెరగాలి

దేశ మాతృ గౌరవాన్ని కాపాడటానికి, దేశరక్షణ కోసం, ప్రాణాలను ఫణంగా పెడుతూ, ధైర్యంగా పోరాటబాటలో పయనిస్తున్న సాయుధ యువత, అలాగే అమరవీరుల త్యాగాలను ఎలా విస్మరించగలం. విధి నిర్వహణలో అసువులు బాసిన వారి కుటుంబాలకు, యుద్ధ భూమిలో క్షతగాత్రులకు ఏ మిచ్చి రుణం తీర్చుకోగలం. భారతదేశం స్వాతంత్ర్యం సాధించిన వెంటనే, ప్రభుత్వం తన రక్షణ సిబ్బంది సంక్షేమాన్ని నిర్వహించాల్సిన అవసరాన్ని గుర్తించింది. ఆగష్టు 28, 1949 న, రక్షణ మంత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒక కమిటీ ప్రతి సంవత్సరం డిసెంబర్ 7 న ఒక జెండా దినోత్సవాన్ని జరుపు కోవాలని నిర్ణయించింది. 1993 లో, భారత రక్షణ మంత్రిత్వ శాఖ సంబంధిత సంక్షేమ నిధులను ఒకే సాయుధ దళాల పతాక దినోత్సవ నిధి (ఫ్లాగ్ డే ఫండ్)గా ఏకీకృతం చేసింది.జెండా దినోత్సవాన్ని పాటించడం ద్వారా పౌరులకు చిన్న జెండాలను పంపిణీ చేయడం, విరాళాలు సేకరించడం. దేశం కోసం పోరాడే సాయుధ దళాల సిబ్బంది సంబంధిత కుటుంబాలను, ఆధార పడిన వారిని జాగ్రత్తగా చూసుకోవడం భారత దేశ పౌర బాధ్యత అని భావించి నందున పతాక దినోత్సవం మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గాయపడినవారికి పునరావాసము, కల్పించడం, మాజీ సైనికోద్యోగులు, వారి కుటుంబీకుల సంక్షేమము, పునర్నివాసము, కల్పించడం, సర్వీసులో గల సిబ్బంది, వారి కుటుంబీకుల సంక్షేమము ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం. వారి సంరక్షణ, సంక్షేమం, పునరావాసం జాతి బాధ్యత. అలాగే తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న మాజీ సైనికులు చికిత్స కోసం అధిక వ్యయాన్ని భరించలేని వారు ఉన్నారు. అందువల్ల, వారి సంక్షేమం గురించి కూడా ఆలోచించాల్సిన అవసరం అనివార్యం. వారిపై ఆధారపడే వారిని చూసుకోవాల్సిన బాధ్యతను ఫ్లాగ్ డే తెరపైకి తెస్తుంది. అట్టి అవసరమైన వారికి సహాయాన్ని అందించడానికి కేంద్ర, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ చర్యలు సరిపోవు. అందువల్ల, ప్రతి పౌరుడు వారి సంరక్షణ, మద్దతు, పునరావాసం కోసం ఆర్థిక సహాయాన్ని అందించడంలో స్వచ్ఛంద సహకారాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించాలి. అందుకే ఈరోజు సాయుధ దళాల జెండా దినోత్సవాన్ని పాటించడం ద్వారా ఆర్మీ, నేవీ, వైమానిక దళం చేసిన సేవలు గుర్తుకు తెచ్చుకుని, అమరవీరుల, వికలాంగ సిబ్బందిపై ఆధారపడిన వారి పునరావాసం, సంక్షేమాన్ని పట్టించు కోవడం ప్రతి పౌరుడి విధి. రక్షణ మంత్రిత్వ శాఖలో భాగమైన కేంద్రీయ సైనిక్ బోర్డు స్థానిక అధికారుల ద్వారా ఈ నిధుల సేకరణను దేశ.వ్యాప్తంగా నిర్వహిస్తారు.

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా మల్కాజ్గిరి చింతలబస్తీలో ఘన నివాళులు

మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా, ప్రతినిధి జి నరహరి (శుభోదయం న్యూస్):

భారతదేశ నవ నిర్మాణ జాతిపిత భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఎస్.సి.వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం ఆధ్వర్యంలో చింతల బస్తి మల్కాజిగిరి లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ మురుగేష్ సీనియర్ నాయకులు జేఏసీ వెంకన్న సంఘం నాయకులు ఉపేందర్ నీలం సతీష్ ఎస్ నర్సింగ్ రావు మనోహర్ బాబు పటేల్ కుమార్ లక్ష్మణ్ విజయ్ మేకల నర్సింగ్ రావు శ్రీనివాసరెడ్డి లక్ష్మీ ఆనంద్ రాజ్యలక్ష్మి ఇస్మాయిల్ గణేష్ రామరాజు అర్జున్ పరమేష్ నవీన్ యాదవ్ శ్రీధర్ వేణు యాదవ్ రాజేష్ గౌడ్ రామకృష్ణ లక్ష్మణ్ ఉమాపతి రాజు గౌడ్ వినయ్ వెంకటేష్



అశోక్ కాంబ్లీ దంపతులు మరియు బహుజన కులాల చైతన్య వేదిక సంఘం నాయకులు ఒగ్గు చంద్రశేఖర్ నవీన్ గౌడ్ గోపీ నాగరాజు జోగు శ్రీనివాస్ సుధాకర్ ఈశ్వర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని కలిసిన రవీందర్ నాయక్

తెలంగాణ స్టేట్, బ్యూరో రామారావు (శుభోదయం న్యూస్):



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మన పరకాల అభివృద్ధి ప్రదాత పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి వరంగల్ ఎస్టి సెల్ డిసిసి అధ్యక్షులు రవీందర్ నాయక్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## సారపాకలో సర్పంచ్ గా చందు మూడోసారి క్రికెట్ బ్యాట్ గుర్తుకే ఓటు వేయండి.

**ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలోకి ధరావత్ చందు నాయక్**

బూర్గంపహాడ్ పినపాక ప్రతినిధి (శుభోదయం న్యూస్):



సారపాక పారిశ్రామిక ప్రాంతం మినీ ఇండియా'గా పేరుగాంచిన ఈ ప్రాంతంలోని కీలకమైన గ్రామపంచాయతీ ఎన్నికల్లో మాజీ సర్పంచ్ ధరావత్ చందు నాయక్ ముచ్చటగా మూడోసారి బరిలోకి దిగుతున్నారు. ప్రభుత్వం రిజర్వేషన్‌ను పూర్తి చేసిన వెంటనే చందు నాయక్ తన అజెండాను ఖరారు చేస్తూ ఎన్నికల రంగంలో చురుకుదనం పెంచారు. ఈసారి కూడా స్వతంత్ర అభ్యర్థిగా ప్రజాదరణ పరీక్షకు సిద్ధమయ్యారు. సారపాకలో రాజకీయ వేడి పెరుగుతోంది ఈసారి కూడా స్వతంత్ర అభ్యర్థి విజయ డంక మోగిస్తారని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో రోజురోజుకూ ఎన్నికల సందడి పెరుగుతోంది. అధికార, ప్రతిపక్ష పార్టీలలో అభ్యర్థి ఎంపికపై చర్చలు జోరందుకోగా, గతంలో పాలక మండలి ఎన్నికలు జరగకపోవడంతో ఈసారి పోటీదారుల సంఖ్య పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అధికారులు ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నమవడంతో, గ్రామ రాజకీయాలు మరింత కదలిక చెందుతున్నాయి. రెండు సార్లు సర్పంచుగా స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన చందు నాయక్ ఈసారి కూడా విజయకేతనం ఎగరవేస్తారని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు చేసిన అభివృద్ధి స్థానికతే చందు నాయక్ బలం

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వర్ధంతి ఘనంగా నిర్వహించిన బీర్కూర్ గ్రామ ప్రజలు

బీర్కూర్ మండలం, రిపోర్టర్ (శుభోదయం న్యూస్):

స్థానిక బీర్కూర్ మండల కేంద్రంలో గల అంబేద్కర్ గారి విగ్రహం వద్ద అంబేద్కర్ గారి యొక్క 69 వర్ధంతి ని ఘనంగా నిర్వహించడం జరిగింది... ఈ సందర్భంగా పి.డి.ఎస్.యి జిల్లా అధ్యక్షులు యన్. బాల్ రాజ్ మరియు అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొరిమి రఘు మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారు మన దేశ ప్రజల కోసం వారి యొక్క హక్కుల కోసం అనేక రకాలుగా కొట్లాడి, దేశంలో నివసిస్తున్న ఏ ఒక్క మనిషికి కూడా వివక్షత ఉండకూడదు అని భావించి అందరికి సమాన హక్కులు కల్పించాలనే సంకల్పం తో రాజ్యాంగాన్ని రచించిన ఈ దేశ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిన మహోన్నతుడు అంబేద్కర్ గారని అలాంటి గొప్ప నాయకుడి వర్ధంతి కాబట్టి ఆయనను స్మరించుకుంటూ పూలమాల వేసి,కొవ్వతులు వెలిగించి నివాళ్లు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



పార్టీ సీనియర్ నాయకులు బస్వారాజ్ పటేల్, మాజీ కోప్షన్ సభ్యులు ఆరిఫ్,బ్రమ్మయ్య అంబేద్కర్ సంఘం బీర్కూర్ నాయకులు మేడే శ్రీకాంత్, గైని శివ, మెంటే మధు, సంగేమ్ శివ గైని చింటూ, గైని క్యాకయ్యా,ముడ లక్ష్మణ్, ఎసమ్మ చింటూ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సమ్మక్క- సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ పనులను పరిశీలించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





రామగుండం మండలం, రిపోర్టర్ (శుభోదయం న్యూస్):

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ శనివారం సాయంత్రం స్థానిక గోదావరి వద్దనున్న సమ్మక్క-సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ పనులను పర్య వేక్షించారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పనుల పురోగతిని పరిశీలించి,పనులు నాణ్యత పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, కాంట్రాక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

# కోనాపూర్ గ్రామ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ అభ్యర్థి గుడిసెల దివాకర్ హామీలు

రామాయంపేట(శుభోదయం న్యూస్):



మెదక్ జిల్లా రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో బీ ఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా గుడిసెల దివాకర్ నామినేషన్ వేసి పోటీ చేస్తున్నారు. నామినేషన్ వేసిన అనంతరం ఆయన గ్రామాన్ని ఉద్దేశించి మాట్లాడారు. మన కోనాపూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి,మీ కుటుంబ సభ్యుడిగా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాను.నా మీద నమ్మకం ఉంచి నన్ను గెలిపిస్తే,నేను మీకు అందించే ప్రత్యేక హామీలు ఇవేనని తెలిపారు.మన ఊరిలో ఎవరి ఇంట్లో ఆడపిల్ల పుట్టిన ఆ బిడ్డను లక్ష్మీదేవిలా భావించి ఆ కుటుంబానికి 5116 రూపాయలు కానుకగా అందిస్తానని పేర్కొన్నారు.మన ఊరి నుండి 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మొదటి బహుమతి 5,000/- అందజేస్తానని తెలిపారు.గ్రామంలో యువత పిల్లలు ఆడుకోవడానికి విశాలమైన క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేస్తానని ఓపెన్ జిమ్ యువత మరియు గ్రామస్తుల ఆరోగ్యం కోసం ఆధునిక పరికరాలతో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలలు,అంగన్‌వాడీ కేంద్రాలు మరియు ఆరోగ్య కేంద్రాలను నేను స్వయంగా తరచుగా వెళ్లి ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా తాను తనిఖీ చేస్తానని తెలిపారు.మిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటికి వచ్చేలా వీధి దీపాలు వెలిగేలా చూస్తానని పేర్కొన్నారు.పుట్టిన బిడ్డ నుండి వృద్ధుల వరకు చదువుకునే పిల్లల నుండి కష్టాల్లో ఉన్న కుటుంబాల వరకు అందరికీ అండగా ఉంటానని హామీ ఇస్తున్నట్లు తెలిపారు.ఆపదలో ఉన్నవారికి ఆర్థికసాయం గ్రామంలో ఎవరైనా దురదృష్టవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం తక్షణ సాయంగా 5000/- రూపాయలు అందిస్తానని పేర్కొన్నారు. అంత్య క్రియలకు ఇబ్బంది కలగకుండా మృతదేహాన్ని గౌరవప్రదంగా సాగనంపడానికి వైకుంఠరథం అందుబాటులోకి తెస్తానని తెలిపారు.కులం చూడను మతం చూడను అభివృద్ధి మాత్రమే చూస్తానని పేర్కొన్నారు. దయచేసి గ్రామ ప్రజలు మీ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుకు వేసి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలన్నారు.

## జోహార్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

పాపన్నపేట, ప్రతినిధి రిపోర్టర్ ఎం రవీందర్(శుభోదయం న్యూస్):



ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా మల్లంపేట లోని అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత, దళిత, బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహనేత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఇవే మా ఘన నివాళులు అని, ఆ మహనీయుని ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వినయ్ కిషోర్.దినకర్. లక్ష్మణ్, అనిల్,దేవదాస్ మరియు కొత్తలింగాయిపల్లి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న సర్పంచ్ అభ్యర్థి తాళ్ల పెల్లి శ్రీనివాస్

తెలంగాణ స్టేట్, బ్యూరో రామారావు(శుభోదయం న్యూస్):



పరకాల కాన్స్టిట్యూషన్ సంగేం మండలం కోట వెంకటాపురం గ్రామంలో ఎమ్మెల్యే రేవురు ప్రకాష్ రెడ్డి బలపరిచిన అభ్యర్థి అలాగే మండల పార్టీ కాంగ్రెస్ నాయకులు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు, కార్యకర్తలు వివిధ సంఘాల పెద్దలకు నాకు మద్దతు తెలుపుతున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు నిత్యం ప్రజాసేవలో ఉంటూ పేదవారికి ఆపద వస్తే నేనున్నానంటూ గ్రామస్తుల సహకారంతో ఒక భరోసాను కల్పిస్తూ ఉండే నాయకుడే తాళ్లపల్లి శ్రీనివాస్ లాంటి వ్యక్తి మన గ్రామానికి సర్పంచ్ అయితే బాగుంటుందని ప్రతి ఒక్కరు ఆశిస్తూ తన గెలుపు కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ధైర్యాన్ని ఇస్తూ ప్రచారం ముమ్మరంగా కొనసాగిస్తున్నారు జై కాంగ్రెస్ జై శ్రీనన్న.

## ప్రీసైడింగ్ అధికారులకు శిక్షణ

మెదక్ జిల్లా, ప్రతినిధి బాలా గౌడ్(శుభోదయం న్యూస్):



మండల కేంద్రమైన వెల్దుర్తి రైతు వేదికలో శనివారం ఎంపీడీవో ఉమాదేవి ఆధ్వర్యం లో పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. మాస్టర్ ట్రైనర్ అంజాగౌడ్ ప్రిసైడింగ్ అధికారులు వార్డులో నిర్వహించాల్సిన విధులను సర్పంచ్ ,వార్డు సభ్యుల ఎన్నిక లో బ్యాలెట్ పత్రాలను ను ఎలా ఉపయోగించాలో తెలిపారు.. ఓటర్లు వచ్చినప్పుడు ఏ ఏ జాగ్రత్తలు తీసుకోవాలి నింపాల్సిన ఫారాలను తెలపడం జరిగింది. ఈ ఎన్నికల శిక్షణలో మండల విద్యాధికారి సీతారాం వెల్దుర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఎంపీ ఓ నవీన్ పంచాయతీ సెక్రటరీ బలరాం రెడ్డి ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చర్లపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికలు గ్రామ సర్పంచ్ గా లంబాడి అరుణ, ఉప సర్పంచ్ గా గోదల పెంటారెడ్డి

మెదక్ జిల్లా, ప్రతినిధి బాల గౌడ్(శుభోదయం న్యూస్):







మెదక్ జిల్లా వెల్దుర్తిమండలం లోని చర్లపల్లి గ్రామపంచాయతీ ఏకగ్రీవంగా గ్రామ ప్రజలు తీర్మానించారు. చర్లపల్లి గ్రామసర్పంచ్ గా ఎస్టి రిజర్వ్ కావడంతో ఎస్టీ అభ్యర్థిగా లంబడి అరుణను సర్పంచ్ అభ్యర్థిగా గ్రామ ప్రజలు ఎన్నుకోగా, గ్రామ ఉపసర్పంచ్ గా గోదల పెంటారెడ్డిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. కాదా అలాగే వార్డు మెంబర్లు గా మల్లూరి శ్రీనివాస్ రెడ్డి, మల్లూరి అనురాధ, కలాల్ అనసూయ, కర్రోల ప్రభాకర్, బాకీ లక్ష్మి, లంబాడి రాజు, లంబాడి హంస లను గ్రామ ప్రజలతో పాటు మాజీ సర్పంచ్ పోతుల అశోక్ రెడ్డి తెలిపారు.

# హెచ్.ఏ.ల్ లో ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి

**బి.ఆర్. అంబేద్కర్ అందరి వారు హెచ్.ఏ.ల్ అఫీసియేటింగ్ జి యం మనీష్ తివారి**

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్):

హెచ్.ఏ.ల్ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలానగర్ డివిజన్ హెచ్.ఏ.ల్ పరిశ్రమ సౌత్ గేట్ వద్ద ఉన్న భరతరత్న బాబాసాహెబ్ డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన 69వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హెచ్.ఏ.ల్ అఫీసియేటింగ్ జి యం మనీష్ తివారి హాజరై విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలు మరువలేనివని ఆయన ను ఆదర్శనంగా తీసుకుని యువత సమాజానికి బడుగు బలహీన వర్గాల కు సేవ చేయాలని పిలుపు నిచ్చారు. అంబేద్కర్ అందరివారు అని కొందరివారు కాదు అని వారు తెలిపారు. భారత రాజ్యాంగాన్ని రచించి అందరికి సమాన హక్కులు ఇచ్చారని,ఆయనకు ఉన్న జ్ఞానాన్ని చూసి ప్రపంచ దేశాలు ప్రపంచ మేధావిగా గుర్తించాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీజీమ్






హెచ్. ఆర్. సూర్యకుమార్ రౌత్, హెచ్ ఆర్ చీఫ్ మేనేజర్ ప్రహ్లాద్, రాము, గుర్తింపు యూనియన్ అధ్యక్షులు మరియు కన్వీనర్ కె. వేంకటాద్రి,గౌరవ అధ్యక్షులు విజయప్రసాద్, ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్కనాగరాజు, ఏస్సీ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ బాబు ఎస్. టి. అసోసియేషన్ అధ్యక్షులు చూడమన్, ప్రధాన కార్య దర్శులు తిమ్మయ్య, కిషన్ నాయక్, బి.యం.ఎస్ నాయకులు వెంగలరావు, శ్రీధర్, శ్రీనునాయక్, ఉమశంకర్, భారతి పల్లవి జయశ్రీ,విద్యాసాగర్,మంజుల, భాస్కరావు క్రాంతికు మార్,శ్రీనివాస్, చలం, జోగారావు,నాగేశ్వర్ రావు లక్ష్మణ్, ఉప్పలయ్య విజయ్,సురేష్ ఆంజనేయులు మహేందర్ నాగా ర్జున ప్రవీణ్ వెంకటపతి, అజయ్, మల్లేష్,అన్ని ట్రేడ్ యూని యన్ నాయకులు, వివిధ అసోసియేషన్స్ నాయకులు వారి కార్యవర్గ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్టిపిసి లోని విశ్వ భారతి హైస్కూల్ లో పోలీసు వారి అవగాహన సదస్సు






**నేరాల నియంత్రణ గురించి విశ్వభారతి విద్యార్థులకు ఎన్టిపిసి పోలీస్ వారి శిక్షణ**

**నేరాలపై ఎన్టిపిసి పోలీసు వారి అవగాహన సదస్సు**

రామగుండం మండలం, రిపోర్టర్ (శుభోదయం న్యూస్):

స్థానిక ఎన్టిపిసి విశ్వ భారతి హై స్కూల్ లో ఈరోజు ఒక అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్నటువంటి సైబర్ నేరాలు, నేరాలు ఘోరాలు, గంజాయి డయల్ 100 అనేటువంటి వివిధ రకాలైన సేవలు గురించి విశ్వభారతి లోని హై స్కూల్ విద్యార్థులకు ఒక ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్టిపిసి పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కిరణ్ హాజరై పిల్లలకు నేరాలపై ఒక అవగాహన కల్పించారు, మరియు వారి తల్లిదండ్రులకు కూడా చెప్పే విధంగా పిల్లలకు సూచనలు ఇచ్చారు. ముఖ్య అతిథి ఎన్టిపిసి ఎస్ఐ చిన్నారులను ఉద్దేశించి మాట్లాడుతూ బయట సొసైటీలో ఎక్కడైనా తప్పు జరిగినట్లయితే మీరు దానిని గమనించి మీరు దానిని అనుసరించకుండా పూర్తిగా వ్యతిరేకిస్తూ సంబంధిత వారికి సమాచారం ఇచ్చినట్లయితే ఆ తప్పు అంతటి తో ఆగి పోతుందని లేదా ఆ తప్పులు పెరిగి రేపు మన వరకు కూడా వస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమం పాఠశాల చైర్మన్ శ్రీ బండారపు యాదగిరి గౌడ్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ డయల్ 100, షి టీం నేరాలపై అవగాహన సదస్సు మా పాఠశాలను ఎంచుకొని మా పిల్లలకు వాటిపై పూర్తి అవగాహన కల్పించినందుకు ఎన్ టి పి సి ఎస్ఐ ఉదయ్ కిరణ్ గారికి మరియు వారి పోలీసు బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ బండారపు తిరుపతి గౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ టీచర్లు మరియు హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు





**ముఖ్య అతిథిగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్**

గోదావరిఖని టౌన్, రిపోర్టర్(శుభోదయం న్యూస్):

భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న అవార్డు గ్రహీత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి ని పురస్కరించు కొని ఉదయం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం సమీపంలోని టీ జంక్షన్ వద్ద గల అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించే కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం కార్పోరేషన్ అధ్యక్షులు తాళ్ల పెల్లి యుగేందర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రామ గుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్, మరియు కార్పోరేషన్ ఎస్సి విభాగం అధ్యక్షులు తాళ్లపెల్లి యుగేందర్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మరియు బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు చేయడంతో పాటు రిజర్వేషన్ల ను కల్పించిన ఘనత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దని ఆయన రచించిన రాజ్యాంగం లోని ఆర్టికల్ 3 ప్రకారం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇవ్వడం జరిగిందని, ఎస్సి వర్గీకరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ఆమోదింపజేయడం జరిగిందని,42% బీసీ రిజర్వేషన్ బిల్లు కొరకై పోరాటం చేస్తున్నామని, ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందజేయడం జరుగు తుందని, అదే విధంగా ఓట్లేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయ కుండా, ఇక్కడి కార్మిక, కర్షక,విద్యార్థి, నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారానికై నిరంతరం శ్రమిస్తున్నామని అందులో భాగంగా రామగుండంలో 1ఐ800 మెగావాట్ల విద్యుత్ కేంద్రము కాబినెట్ తీర్మానం జరిగిందని, అతి త్వరలోనే ప్రారంభం కాబోతున్నదని, పునర్విభజనలో భాగంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి మిగులు కరెంటు ఉంటూ, ఇతర రాష్ట్రాలకు సరఫరా చేయాలనే లక్ష్యంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని ఎన్టిపిసి సంస్థ ద్వారా ప్రారంభించారని ఆదేశాలు ఇవ్వగా అందులో గత పాలకుల నిర్లక్ష్యంతో కేవలం 2ఐ800 మెగావట్ల విద్యుత్ మాత్రమే ఉత్పత్తి చేయ బడుతున్నదని,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు గార్లకు పలు విన్నపాల మేరకు 3ఐ800 మెగా వాట్ల విద్యుత్ కేంద్రం పనులు కూడా అతి త్వరలోనే మొదలవడం తో, ఇక్కడున్న స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పడటం తో పాటు, దేశ వ్యాప్తంగా కావలసిన విద్యుత్తు లో 25% వరకు మన రామగుండం లోనే ఉత్పత్తి అవుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని, అదే విధంగా రామగుండంలో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగు తున్నాయని అతి త్వరలోనే రామగుండం నియోజకవర్గం నవ నిర్మాణం జరుగ బోతున్నదని,అందుకు గాను సహకరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు, రామ గుండం నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ నాయకులు కాల్వ లింగ స్వామి, మాదరబోయిన రవి కుమార్, బొంతల రాజేష్, మహంకాళి స్వామి,తిప్పారపు శ్రీనివాస్, ఎండీ. ముస్తఫా,గట్ల రమేష్, పాతపెల్లి ఎల్లయ్య, బాలరాజ్ కుమార్, నెలికంటి రాము,కొమ్ము వేణు, దొంత శ్రీను,కొప్పుల శంకర్, పంజా శ్రీనివాస్, మడిపెల్లి మల్లేష్, ధూళికట్ట సతీష్, నాజీమ్, కౌటం సతీష్, గడ్డం శ్రీనివాస్, కుందూరు శ్రీనివాస్ రెడ్డి, రవి యాదవ్, సింహా చలం,దాసరి ఉమా సాంబ మూర్తి, గంగ శ్రీనివాస్, మాటూరి సత్య ప్రసాద్, కోండ్ర కుమార్, జనగామ శివ, మొభీన్, అనుమ రాములు, మారుపాక శంకర్, కుంట సది కనుకుంట్ల అశోక్, గుండేటి శంకర్, నాగబూషణం గౌడ్, బెంద్రం రాజిరెడ్డి, సమ్మెట స్వప్న, వనమాల, రవళి, ఉప్పరపల్లి లక్ష్మయ్య, గుమ్మడి రవి,భాస్కర్, విశాల్, వంగ వీరస్వామి, అంబేద్కర్ సంఘం నాయకులతో పాటు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, బస్టాండ్ ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన నాయకులు

మెదక్ జిల్లా, ప్రతినిధి బాలా గౌడ్(శుభోదయం న్యూస్):



మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ కేంద్రంలో బస్టాండ్ వద్ద మహనీయుల విగ్రహాల వద్ద డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని తూప్రాన్ అంబేద్కర్ సంఘం నాయకులు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పర్వ నర్సింలు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సర్గల రాములు సంఘం నాయకులు తాజా మాజీ కౌన్సిలర్లు మామిడి వెంకటేష్ సత్యలింగం మన్నె శ్రీనివాస్ సామల అశోక్ ఏర్పుల లక్ష్మణ్ సర్గల నర్సింలు డీలర్ రాజు గజ్జల కృష్ణ కోర బోయిన ప్రవీణ్ సుధాకర్ దాసరి ఆంజనేయులు ప్రభాకర్ సత్తి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో మెరుగైన ఫలితాలే లక్ష్యం

**: కలెక్టర్**

**జిల్లాలో పదో తరగతి ఉత్తమ ఫలితాలు సాధించే దిశగాచ విద్యార్థులు చదువుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యార్థులకు సూచించారు.**

పాపన్నపేట, మండలం, రిపోర్టర్ ఎం రవీందర్(శుభోదయం న్యూస్):



పాపన్నపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో 10వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి విద్యా సామర్థ్యాలను పరీక్షించిన అనతరం పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు లక్ష్యంగా విద్యాశాఖ అధికారులు ప్రతిష్ట ప్రణాళిక ద్వారా చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకుని పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## చిన్న భీమా రాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించిన డికె.అరుణమ్మ

గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్):



ఇటీవల మృతి చెందిన నందిన్నె మాజీ సర్పంచ్ చిన్న భీమా రాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించిన మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె. అరుణమ్మ గారు.చిన్న బీమా రాయుడు మృతి హత్య అని పోలీసులకు తెలడం తో నింధితులను పోలీసులు అరెస్ట్ చేసారు..కొంత మంది నిందితులు బయట ఉన్నారని మిగిలిన నిందితులను త్వరలో పట్టుకొని జిల్లాలో ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చూడాలని జిల్లా పోలీసులను కోరారు.. భీమా రాయుడు కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు,గద్వాల పోటీ చేసిన అభ్యర్థి శివా రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బలిగేరా నల్లా రెడ్డి,మండల అధ్యక్షుడు శ్రీపాద రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు హానిమి రెడ్డి బిజెపి నాయకులు ఢిల్లీవాల కృష్ణ ,రమేష్ కెటి.దొడ్డి మండల నాయకులు తదితరులు ఉన్నారు..

## కాలువలో పడి మృతిచెందిన లింగమయ్య

బీర్కూర్ మండలం, రిపోర్టర్ (శుభోదయం న్యూస్):

బరంగ్ ఎడ్గి గ్రామానికి చెందిన ధమ్మని లింగమయ్య (65) పొలం వద్దకాలువలో పడి మృతిచెందారు. గ్రామస్థుల సమాచారం ప్రకారం, లింగమయ్య గన్నారం శివారులోని పొలానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఆయన ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్ అనుకోకుండా జారి కాలువలో పడిపోయింది.తీవ్రంగా గాయ పడిన ఆయన అక్కడికక్కడే మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు.ప్రమాద వివరాలు తెలుసుకుంటున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. పోస్టుమాస్టమ్ నిమిత్తం బోధన్ ప్రభుత్వ హాస్పత్రికి తరలించారు.



# సాయి ఈశ్వర చారి మృతికి నిరసనగా ర్యాలీ,మానవహారం.
# స్వర్ణకార సంఘం,బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మహా ర్యాలీ







తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్
(శుభోదయం న్యూస్):

జిల్లా కేంద్రంలోని స్వర్ణకార సంఘం భవనం నుండి, తిలక్ రోడ్డు,జేపీఎన్,సిరిసిల్లా రోడ్ మీదుగా నిజాంసాగర్ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లి,మానవహారం నిర్వహించి,అక్కడి నుండి జ్యోతిబాపూలే విగ్రహం వరకు వెళ్లి ఆత్మ బలిదానం చేసుకున్న సాయి కి నివాలి అర్పిస్తూ మౌనం పాటించడం జరిగింది ఈ సంధర్బంగా నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి ఒక నిప్పు కనికలా తన ప్రాణాన్నే త్యాగం చేసిన వీరుడు సాయి ఈశ్వర్ చారి.బీసీ లకు అడుగడుగునా జరుగుతున్న అన్యాయాన్ని తట్టుకోలేక ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకొని బీసీ ఉద్యమానికి జ్వాల రగిల్చిండు.ఇది ఆత్మహత్య కాదు ముమ్మాటికీ కాంగ్రెస్,బీజేపీ లు చేసిన హత్యే.అగ్రవర్ణ నాయకులైన రేవంత్ రెడ్డి,కిషన్ రెడ్డిలే దీనికి బాధ్యత వహించాలి.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేసిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం,9వ షెడ్యూల్లో చేర్చకుండా చోద్యం చూస్తున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వం రెండు పార్టీలు బీసీ ద్రోహులే. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు పోటీ చేస్తే కూడా ఓర్వలేని అగ్రవర్ణ నాయకులు.దీనికి మొన్న నల్గొండ లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుచరులు చేసిన ఆకృత్యమే ఉదాహరణ.ఒక బహుజన బీసీ బిడ్డ యాదవ్ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి పోటీలో ఉంటే కిడ్నాప్ చేసి బలవంతంగా మూత్రం తాగించిన ఘటన చూస్తేనే తెలుస్తుంది వాళ్ల కుటిల నీతి,ఇలాంటి నాయకుల ఆగడాలు చూసి తట్టుకోలేక ఈరోజు సాయి చనిపోవడం జరిగింది దయచేసి ఏ ఒక్క బహుజన బిడ్డ కూడా ఆత్మబలిదానం చేసుకోవద్దు.మీ మరణం కుటుంబానికి తీరని లోటు.బరి గీసి కొట్లాడుదాం,తలపడి గెలుద్దాం ఆనాడు తెలంగాణ మలిదశ ఉద్యమానికి శ్రీకాంత్ చారి ఊపిరి పోస్తే,ఈరోజు బీసీ ఉద్యమనికి ఈశ్వర్ చారి అగ్గి రాజేసిండు శ్రీకాంత్ చారి మరణం ఎలా అయితే వృధా కాలేదో,ఈరోజు ఈశ్వర్ చారి మరణం కూడా వృధా కాదు,జనాభా దామాషా ప్రకారం మెమెంతో మాకంత అనే నినాదంతో రిజర్వేషన్లు సాధించి చారికి నిజమైన నివాళులు అర్పిస్తాం చారి మృతికి ప్రభుత్వం బాధ్యత వహించి కోటి రూపాయలు ఎక్సుగ్రేషియా ప్రకటించి,కుటుంబంలోని వారికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి,పిల్లల చదువుకు బాధ్యత తీసుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు నీల నాగరాజు,కుంబాల లక్ష్మణ్ యాదవ్,స్వర్ణకార సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెపూరి వెంకటస్వామి,ఉపాధ్యక్షులు రాజమౌళి,సలహాదారు ఎల్ బ్రహ్మం,పట్టణ సంఘం అధ్యక్షులు మార్కంటి పి.శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి ఎం.ప్రభాకర్ కోశాధికారి సిహెచ్ శేషు చారి,గౌరవ అధ్యక్షులు వై.బ్రహ్మం,కార్యవర్గ సభ్యులు,బీసీ సంఘం మహిళా అధ్యక్షురాలు బాజ లలిత తదితరులు పాల్గొన్నారు.

## వీర తిలకం దిద్ది విజయన్నకు ఆశీర్వదించిన మహిళ

**బ్యాట్ గుర్తుపై ఓటు వేసి మీ బిడ్డను అండగా నిలవండి**

**ధరూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి డి.ఆర్.విజయ్ కుమార్**

గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్
(శుభోదయం న్యూస్):



గ్రామంలోని ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే వ్యక్తి,నిచ్చలమైన హృదయం కలవాడు,ఎల్లప్పుడూ ప్రజలకు మార్గదర్శకంగా నిలిచి సలహాలు సూచనలు అందించే మనసున్న మనిషి యువ నాయకుడు డి.ఆర్.విజయ్ కుమార్ గారి బ్యాట్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని ధరూర్ గ్రామ ఓటర్ల అభ్యర్థించారు. శుక్రవారం ధరూర్ మండల కేంద్రంలోని బిసి కాలనీలోని కురువ వీధి,బోయ వీధి తదితర వార్డ్ మెంబర్ సభ్యులు,నాయకులతో కలిసి డి.ఆర్.విజయ్ కుమార్ ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు...ఈయన ను కాలనీలోని మహిళలు వీర తిలకం దిద్ది ఆశీర్వదించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు,ఇందిరమ్మ ఇండ్లు,కొత్త పించన్లు,కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు అందజేయడంతో పాటు గ్రామ అభివృద్ధి కోసం పని చేసే మీ బిడ్డను గెలిచి సర్పంచిగా అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు..ప్రచారంలో వీరి వెంట మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,సప్లైర్ కర్రెన్న,మాజీ ఎంపిటీసి దౌలన్న,ఎల్కూర్ రామన్న,శ్రీకాంత్ రెడ్డి,వహీద్, మల్లి కార్జున్ రెడ్డి,సత్యన్న,సీతారాములు,మాజీ ఉప సర్పంచ్ సవారన్న,బోయ ఈశ్వర్,చాకలి రవి రాఘురెడ్డి,బోయ మల్లన్న,శ్రీధర్,సంజీవ్,నాగన్న,బక్ర రవి,వెంకటేశ్వర రెడ్డి, విక్రంరెడ్డి, నజీర్,రఫీ,తిరుమల్ రెడ్డి, దాసు,చిన్న కిష్టన్న,రాఘు,కుమ్మరి రామన్న, తదితరులు ఉన్నారు..

## ఎన్నికల అధికారులకు శిక్షణ జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**సిద్దిపేట** : సిద్దిపేట ఐడిఓసి మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, అబ్జర్వర్ హరితల సమక్షంలో గ్రామపంచాయితీ ఎన్నికలకు సంబంధించిన 2వ విడత పోలింగ్ సిబ్బంది-ప్రిసైడింగ్ అధికారులు పిఒ, అదనపు ప్రిసైడింగ్ అధికారులు ఓపిఓ, ర్యాండమైజేషన్ ప్రక్రియను కంప్యూటరైజ్డ్ విధానంలో పారదర్శకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెండవ విడత ఎన్నికల కు ప్రిసైడింగ్ అధికారులు పిఒ, 1973, అదనపు ప్రిసై డింగ్ అధికారులు ఓపిఓ,2436 మొత్తం 4409 మంది సిబ్బందిని మరియు మూడవ విడత ఎన్నికల కొరకు ప్రిసైడింగ్ అధికారులు పిఒ, 1718, అదనపు ప్రిసైడింగ్ అధికారులు ఓపిఓ,2123 మొత్తం 3841 మంది సిబ్బందికి ర్యాండమైజేషన్ నిర్వహించడం జరిగింది. ఇప్పటికే మొదటి విడతలో ప్రిసైడింగ్ అధికారులు పిఒ, 1718, అదనపు ప్రిసైడింగ్ అధికారులు ఓపిఓ 1957 మొత్తం 3676 మంది సిబ్బందికి ర్యాడమైజేషన్ నిర్వహించి శిక్షణను కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. తరువాత కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో మూడు విడతల్లో నిర్వహించనున్న గ్రామపంచాయితీ ఎన్నికలను పూర్తిస్థాయిలో శాంతియుతంగా, నిబంధనల కు లోబడి, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి శాఖ కూడా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ర్యాండమైజేషన్ అనంతరం పిఒ, ఏపిఓ, ఓపిఓలకు కేటాయింపులు తుది జాబితాల రూపంలో సంబంధిత శాఖలకు పంపిణీ చేయబడినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిల్లా పంచాయితీ అధికారి రవీందర్, విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవీఎం గోదానీ ను తనిఖీ చేసిన అదనపు రెవెన్యూ కలెక్టర్ లక్ష్మి కిరణ్

**కరీంనగర్** : జిల్లా కేంద్రనీ కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదానీను శనివారం అదనపు కలెక్టర్ రెవిన్యూ, లక్ష్మి కిరణ్, ఆర్డిఓ కే.మహేశ్వర్ తో రాజ కీయ పార్టీ ప్రతినిధిలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదరపు కలెక్టర్ రెవిన్యూ లక్ష్మి కిరణ్ మాట్లాడుతూ. ఎన్నికల సంఘం మార్గనిర్ధేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. అనంతరం గోదానీ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈవియం గదుల వి వి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కె.మహేశ్వర్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి నానీపల్లి శ్రీనివాస్, సిపిఐఎం పార్టీ ప్రతినిధి మిల్కురి వాసుదేవ రెడ్డి, ఎంఐఎం పార్టీ ప్రతినిది బర్కత్ ఆలీ, బిఎస్పీ పార్టీ ప్రతినిధి సిరిసిల్ల రాజయ్య ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## కరెంట్ షాక్‌తో యువకుడు మృతి పరామర్శించిన ఎమ్మెల్యే.

**వనపర్తి** : వనపర్తి పట్టణం 2వ వార్డుకు చెందిన కమ్మరి వంశీ చారి శుక్రవారం రాత్రి కరెంట్ షాక్ తో మృతి చెందారు.వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ చే విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శనివారం వనపర్తి జిల్లా ఆస్పత్రి వద్ద కుటుంబ సభ్యులను పరామర్శించి, మార్చూరులోని మృతదేహాన్ని చూస్తూ సంతాపం వ్యక్తం చేశారు.

# రామాయంపేటలో ఘనంగా డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

రామాయంపేట(శుభోదయం న్యూస్):



మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకుని అంబేద్కర్ యూత్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు పాలాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ విద్యావంతుడైన మహానుభావుడికి తాము నివాళులు అర్పిస్తున్నామన్నారు.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగమే దేశ పురోగతికి పునాదన్నారు.ఆయన చూపిన మార్గాన్ని అనుసరించేందుకే ప్రజాస్వామ్యం బలపడిందన్నారు.దళితులు బలహీన వర్గాలకు అంబేద్కర్ ఆశాజ్యోతని ఆయన వర్ధంతిని బ్లాక్ డేగా పాటించడం ద్వారా ఎదురవుతున్న అన్యాయాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.రాజ్యాంగ నిర్మాతకు ప్రతి రాజకీయ నాయకులు ప్రభుత్వాధికారులు సమాజంలోని ప్రతి వర్గం వ్యక్తులు నివాళులు అర్పించాలన్నారు.అంబేద్కర్ చూపిన సమానత్వ భావాలే నేటి భారత నిర్మాణానికి మార్గదర్శకమని గుర్తు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ అధ్యక్షుడు టంకరి వెంకటి సభ్యులు బైరం విన్నుబాబు కమటం రాము నాగరాజు శశి మహేష్ నరేందర్ నాగ ప్రశాంత్ యూత్ డైరెక్టర్ గావు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు రిజర్వేషన్ వెంటనే కల్పించాలని స్వర్ణకార సంఘం నాయకులు ఆగ్రహం

రామాయంపేట(శుభోదయం న్యూస్):



మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని మెదక్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి శనివారం నాడు పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కిష్టాపురం రామకృష్ణ చారి ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు.అనంతరం స్వర్ణకారులు ర్యాలీగా బయలుదేరి మండల తహసిల్దార్ రజనీకుమారికి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కల్పించాలని వినతి పత్రం సమర్పించారు. తదనంతరం పట్టణంలో స్వర్ణకారులు దుకాణాలను స్వచ్ఛందంగా బంద్ చేశారు.ఈ సందర్భంగా స్వర్ణకార సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని రెండు సంవత్సరాలకు ముందు చెప్పిన మాట మార్చినందుకుగాను తీవ్ర మనస్థాపానికి గురైన నోముల సాయి ఈశ్వర్ చారి ఈ నెల 4న గురువారం రోజు ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మ బలిదానం చేసుకోవడం జరిగిందన్నారు.బీసీలకు రిజర్వేషన్ కల్పించి బీసీలకు న్యాయం చేయాలన్నారు.ఆత్మ బలిదానం చేసుకున్న సాయి ఈశ్వర్ చారి బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు.అతని భార్యకు ప్రభుత్వ పరంగా ఉద్యోగం కల్పించి బాధిత కుటుంబానికి కోటి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.అయనకు ముగ్గురు ఆడపిల్లలు వారికి ప్రభుత్వమే ఉచితంగా చదువులు చదివించాలన్నారు.అప్పుడే అయన ఆత్మకు శాంతి చేకూరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు కిష్టాపురం రామకృష్ణ చారి,ప్రధాన కార్యదర్శి సరాఫ్ ప్రశాంత్ చారి,కోశాధికారి మైలవరం వేణుమాధవ్ చారి,ఉపాధ్యక్షులు పూన రవీందర్ చారి,సహాయ కార్యదర్శి రాయవరపు కిరణ్ చారి,ఉప కోశాధికారి మద్దూరి నవీన్ చారి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గువ్వలదిన్నె గ్రామంలో ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత

**- బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుక**

**పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మార్పీఎస్**

గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్
(శుభోదయం న్యూస్):



జోగులాంబ గద్వాల కేటి దొడ్డి మండలం గువ్వలదిన్నె గ్రామంలో అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల ఎన్నికలు జరుగుతున్నాయని రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు చట్టాల వల్ల భారతదేశఅభివృద్ధికి పునాదిగా నిలబెడుతుందని అన్నారు.అంబేద్కర్ ఆశయా లను ఆలోచన విధానాలను కొనసా గించినప్పుడే అంబేద్కర్ కు మనమిచ్చే ఘనమైననివాళులుఅనిఅన్నారు.గ్రామంలోని ప్రజలంతా కుల మతాలకు అతీ తంగా కలిసిమెలిసి అన్నదమ్ముల వలె ఉంటూ అందరికీ ఆదర్శంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో ఎం ఆర్ పి ఎస్ మండల ఇంచార్జి గువ్వలదిన్నె జంబయ్య మాదిగ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్ హనుమంతు, నరసింహులు, మహాదేవ్,సి వీరేష్ ఎం ఆర్ పి ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఫ్రీజ్ సిలిండర్ పేలి గాయాల పాలైన క్షతగాత్రులను పరామర్శించిన... జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ


గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్
(శుభోదయం న్యూస్):



గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రానికి చెందిన అడవి ఆంజనేయులు స్వగృహంలో ఫ్రీజ్ సిలిండర్ పేలి ఒకసారి పెద్దఎత్తున మంటలు ఎగసి పడటంతో ఇద్దరు మహిళలు ఒక చిన్నారి కి తీవ్ర గాయాలైన సునీత,అశ్వినీ లను జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ పరామర్శించి మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు...దీంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలు కు తరలించారు...వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి.ఆర్.శ్రీధర్, పటేల్ శ్రీనివాసులు, బరాస ఆంజనేయులు,పాతపాలెం ఆనంద్ గౌడ్ తదితరులు ఉన్నారు

## నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియను పరిశీలించిన ఆర్డీఓ రమాదేవి

రామాయంపేట(శుభోదయం న్యూస్):




మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం నాడు నామినేషన్ల ఉపసంహరణ చివరి రోజు ప్రక్రియను మెదక్ ఆర్డీఓ రమాదేవి పరిశీలించారు.ఈ సందర్భంగా రామాయంపేట మండల వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు వార్డు మెంబర్ల అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు ప్రక్రియను నిబంధనల మేరకు పారదర్శకంగా జరపాలని అధికారులకు తెలిపారు. అదేవిధంగా ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహణకు మార్గనిర్దేశం చేశారు.ఎన్నికలు సజావుగా ప్రశాంతంగా జరిగేందుకు అధికారులు అన్ని విధాల చర్యలు తీసుకోవాలని మండల అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో శాజీలోద్దీన్ మండల తహసిల్దార్ రజనీకుమారి మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సాయి ఈశ్వర చారి మృతికి మూడు రోజులు సంతాప సభలు

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు**

**రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య**

**హైదరాబాద్** : తెలంగాణ రాష్ట్రంలో బీసీల 42 శాతం రిజర్వేషన్ కోసం ఆత్మార్పణ చేసుకున్న సాయి ఈశ్వర చారి మృతికి మూడు రోజులు సంతాప సభలు: జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్.తెలంగాణలో 42% స్థానిక సంస్థలో బీసీల రిజర్వేషన్ కోసం ఆత్మార్పణ చేసుకొని అమరుడైన సాయి ఈశ్వర చారి మరణం పై మూడు రోజులు పాటు తెలుగు రాష్ట్రాల్లో సంతాప సభలు నిరసనలకు నివాళులు అర్పించవలసిందిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు: రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య, మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్ పిలుపునిచ్చారు.

# మీనాక్షి చౌదరి పెళ్లి.. క్లారిటీ ఇచ్చిన టీమ్




టాలీవుడ్ బ్యూటీ మీనాక్షి చౌదరి త్వరలో పెళ్లి చేసుకోబుతున్నట్లు సోషల్‌మీడియాలో వార్తలు వస్తున్నాయి. హీరో సుశాంత్‌తో కొంత కాలంగా ఆమె ప్రేమలో ఉన్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అయితే, ఇదే అంశంపై కొద్దిరోజుల క్రితం మీనాక్షి చౌదరి క్లారిటీ ఇచ్చారు. అదంతా ఫేక్.. నేను పెళ్లి చేసుకోవడం లేదని గట్టిగానే చెప్పారు. అయినప్పటికీ సోషల్‌మీడియాలోని కొన్ని మీమ్ పేజీలు మాత్రం వైరల్ చేస్తూనే ఉన్నాయి. రెండురోజులుగా మళ్లీ ఇదే తంతు నెట్టింట కనిపిస్తుంది. వచ్చే ఏడాదిలో? మీనాక్షి, సుశాంత్‌ల పెళ్లి అంటూ ఫోటోలు షేర్ చేస్తున్నారు. ఇదే విషయంపై మీనాక్షీ టీమ్ రియాక్ట్ అయింది. కొద్దిరోజుల క్రితం మీనాక్షి చౌదరి, సుశాంత్ ఇద్దరూ ఒక ఎయిర్ పోర్టులో కలిసి కనిపించారు. ఇంకేముంది పెళ్లి వార్తలు లింకు చేశారు. దీంతో మరోసారి ఆమె వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. అయితే ఈసారి ఆమె టీమ్ స్పందించింది. వారిద్దరూ కేవలం స్నేహితులు మాత్రమేనని క్లారిటీ ఇచ్చింది. సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. మీనాక్షికి సంబంధించి ఏదైనా విషయం ఉంటే తాము తప్పకుండా అందరికీ తెలుపుతామన్నారు. ఇకనైన ఈ రూమర్స్ కి పుల్‌స్టాప్ పెట్టాలని కోరుతున్నట్లు వారు అభ్యర్థించారు. హీరో సుశాంత్, మీనాక్షి చౌదరి కలిసి ఇచ్చట వాహనములు నిలపరాదు అనే సినిమాలో నటించారు. అలా వారిద్దరి మధ్య మంచి స్నేహం ఉంది.



# శశిరేఖ' కోసం చిరంజీవి స్టెప్పులు

మెగాస్టార్ చిరంజీవి- అనిల్ రావిపూడి మూవీ 'మన శంకర వరప్రసాద్ గారు'. ఈ మూవీ నుంచి కొద్దిరోజుల క్రితం విడుదలైన 'మీసాల పిల్ల' సాంగ్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే, తాజాగా 'శశిరేఖ..' అంటూ కొనసాగే రెండో పాటకు సంబంధించిన ప్రోమోను షేర్ చేశారు. డిసెంబర్ 8న పూర్తి పాటను విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ పాటకు లిరిక్స్ అనంత్ శ్రీరామ్ అందించగా.. భీమ్స్ సిసిరోలియో, మధుప్రియ ఆలపించారు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో గోదావరి గట్టు సాంగ్‌ను మధుప్రియ ఆలపించిన విషయం తెలిసిందే.

# కార్తి 'అన్నగారు వస్తారు' ట్రైలర్

తమిళ నటుడు కార్తీ హీరోగా నటించిన తమిళ చిత్రం 'వా వాత్తియార్'. డిసెంబర్ 12న విడుదల కానుంది. అయితే, తెలుగులో 'అన్నగారు వస్తారు' అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. నలన్ కుమారస్వామి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో కృతీ శెట్టి కథానాయికగా నటించారు. తాజాగా ఈ మూవీ నుంచి ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ మూవీని స్టూడియో గ్రీన్ అధినేత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. 'సత్యం సుందరం' వంటి క్లాసిక్ మూవీ తర్వాత కార్తి నటించిన సినిమా కావడంతో అభిమానులు భారీగానే అంచనాలు పెట్టుకున్నారు. అయితే, ఈ మూవీపై కృతీ శెట్టి చాలా ఆశలు పెట్టుకుని ఉంది. ఈ ప్రాజెక్ట్ విజయం సాధిస్తే ఆమెకు కోలీవుడ్‌తో పాటు తెలుగులో కూడా మరిన్ని ఛాన్సులు రావచ్చు.






# ఏంటీ బాలకృష్ణతో యువ హీరో పోటీలో ఉండబోతున్నాడా..?

టాలీవుడ్ యాక్టర్ బాలకృష్ణ బోయపాటి శీను కాంబోలో వస్తోన్న సీక్వెల్ ప్రాజెక్ట్ 'అఖండ 2: తాండవం' టాలీవుడ్‌తోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ మూవీ డిసెంబర్ 5నే థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కావాల్సి ఉండగా.. అనుకోని కారణాల వల్ల వాయిదా పడ్డది. ఊహించని ఈ డెసిషన్‌తో ఇప్పటికే షాక్‌లో ఉన్నారు మూవీ లవర్స్, అభిమానులు. కాగా ఇప్పుడొక ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది. టాలీవుడ్ యంగ్ హీరో ఒకరు బాలకృష్ణ సినిమాతో పోటీలో ఉండబోతున్నాడా..? అంటే అవుననే అంటున్నాయి తాజా కథనాలు. ఇంతకీ ఆ యాక్టర్ ఎవరనే కదా మీ డౌటు. అతడే ఆదిసాయి కుమార్. ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తోన్న చిత్రం శంబాల ఏ యాడ్ ఇన్‌ఫినిటీ ఫేం యుగంధర్ ముని ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. శంబాల మూవీని డిసెంబర్ 25న గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారని తెలిసిందే. అఖండ 2 వాయిదా నేపథ్యంలో ఈ మూవీని డిసెంబర్ 12న లేదా డిసెంబర్ 25న కానీ రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి. ఒకవేళ వీటిలో డిసెంబర్ 25 ఫిక్సయితే మాత్రం బాక్సాఫీస్ వద్ద ఆదిసాయికుమార్, బాలకృష్ణ సినిమా మధ్య పోటీ ఉండటం ఖాయమైనట్టే. అఖండ 2 తమ సినిమా డేట్‌న వస్తే ఆది సాయికుమార్ పోటీకి రెడీగా ఉంటాడా..? లేదంటే వేరే తేదీ ఏమైనా చూసుకుంటాడా..? అనేది చూడాల్సి ఉంది.



# కల్కి 2లో ప్రియాంకా చోప్రా హై రెమ్యునరేషన్ డిమాండ్!

ప్రభాస్ టైటిల్ రోల్‌లో నటించిన సైన్స్ ఫిక్షన్ జోనర్ ప్రాజెక్ట్ కల్కి 2898 ఏడీ మహానటి ఫేం నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వైజయంతీ మూవీస్ తెరకెక్కించిన ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా 2024 జూన్ 27న తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదలై.. గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. ఇప్పుడు మూవీ లవర్స్ ఫోకస్ అంతా సీక్వెల్ కల్కి 2పై ఉంది. ఈ చిత్రంలో దీపికాపదుకొనే పాత్రలో ఎవరు కనిపిస్తారనే దానిపై ఏదో ఒక వార్త తెరపైకి వస్తూనే ఉంది తాజాగా మరో భామ పేరు నెట్టింట వైరల్ అవుతోంది. ఇంతకీ ఆ బ్యూటీ ఎవరో కాదు ప్రియాంకా చోప్రా. వారణాసి సినిమాతో ట్రెండింగ్‌లో నిలుస్తుంది. ప్రియాంకా చోప్రా పేరు ఫైనల్ అయినట్టు వార్తలు తెరపైకి వచ్చిన విషయం తెలిసిందే. సినిమాలో జాయిన్ అయ్యేందుక షూటింగ్ టైమ్ లైన్ విషయంలో ప్రియాంకా చోప్రాకు కొన్ని సందేహాలు ఉన్నాయట. తనకు అనువైన షూటింగ్ టైమింగ్స్ కావాలనుకుంటున్న ప్రియాంకా చోప్రా.. తనతోపాటే కూతురుని కూడా షూటింగ్‌కి తీసుకెళ్లాలనుకుంటుందని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు దీపికాపదుకొనేకు సమానంగా భారీ రెమ్యునరేషన్‌ను కూడా ఆశిస్తుందని ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. అయితే మిగితా విషయాలు అటుంచితే ప్రియాంకా చోప్రా రెమ్యునరేషన్ టాపిక్‌పై మాత్రం మేకర్స్ నుంచి ఎలాంటి సమాచారం లేదు. ప్రస్తుతానికి అవి ఊహాగానాలుగానే కొనసాగుతున్నాయి. ఏదైమైనా ప్రియాంకా చోప్రా టీంలో జాయిన్ అయితే కల్కి 2కు బాగా ప్లస్ అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. కల్కి 2898 ఏడీలో బాలీవుడ్ భామ దిశా పటానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. లెజెండరీ యాక్టర్లు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, రాజేంద్రప్రసాద్, పశుపతి ఇతర కీలక పాత్రలు పోషించారు. బెంగాలీ నటుడు శాశ్వత ఛటర్జీ విలన్‌గా నటించాడు. మరి సీక్వెల్‌లో ఎవరెవరు కనిపించనున్నారనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.